VISALAANDHRA Phone 5301

ఉదయం

★★ Regd No. H. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర
చందా వివరాలు
జనవరి 15 నుండి ఫిబ్రవరి 15 వరకు తగ్గింపు రేట్లు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 40-00	...	రు. 54-00
6 నెలలకు	20-00	...	27-00
3 నెలలకు	11-00	...	13-50

సంపుటి 19 సంచిక 324 | విజయవాడ 16-2-1970 సోమవారం | 6 పేజీలు 12 పై.

దోషులుగా నిర్ధారించబడిన
రాజకీయవేత్తలకు జయప్రకాష్ సలహా

ముజఫర్‌పూర్, ఫిబ్రవరి 15

అయ్యర్, మహారీకర్ వివాహ సంబంధాలు దోషులుగా నిర్ధారించిన మాజీ మంత్రులంతా రాజకీయాలనుండి విరమించుకోవాలని సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ తెలియజేశారు.

బీహార్‌లో దరోగరాయ్‌కి పూర్తి మెజారిటీ; గవర్నర్ సంతృప్తి

రాష్ట్రపతికి పంపిన రెండవ నివేదికలో శ్రీ నిత్యానంద కనుంగో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

బీహార్ కాంగ్రెసు శాసనసభ పార్టీ నాయకుడు శ్రీ దరోగ ప్రసాద్‌రాయ్ శాసనసభలో తనకు సంతృప్తి కలిగించే విధంగా మెజారిటీని సాధించారని బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగో రాష్ట్రపతికి పంపిన రెండవ నివేదికలో తెలియజేసినట్లు తెలుస్తున్నది.

సంయుక్త సోషలిస్టు పార్టీ, జనసంఘ్ యస్. యస్. పి. స్వతంత్రపార్టీల సంయుక్త విధాయక్‌దళ్ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసేందుకు తగినంత బలం లేనట్లుగా తాను భావిస్తున్నానని గవర్నర్ తెలియజేశారు.

ఫిబ్రవరి 11 వ తేదీన పంపిన మొదటి నివేదికలో రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించవలసిందిగా గవర్నర్ సిఫార్సు చేశారు. గవర్నర్ శ్రీ కనుంగో నిన్న తమ రెండవ నివేదికను రాష్ట్రపతికి పంపించారు.

శ్రీ రాయ్‌కి అనుకూలంగా వచ్చిన పరిణామాల దృష్ట్యా గవర్నర్ తన సిఫార్సును మార్చు చేసుకున్నారు.

శ్రీ రాయ్‌ని బలపరుస్తున్న కమ్యూనిస్టు పార్టీ, ప్రజాసోషలిస్టు వంటి పార్టీలు, తమ మద్దతును వ్రాతపూర్వకంగా గవర్నర్‌కు తెలియజేశాయి.

త్వరలో కొద్ది రోజులలో బీహార్‌లో ప్రభుత్వం ఏర్పడగలదని రాజకీయ వర్గాలు యిక్కడ భావిస్తున్నాయి.

శ్రీ రాయ్‌కి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు దారా అవకాశాలు వున్నందువలన రాష్ట్రపతి పాలన ఉత్తర్వును రద్దుచేయవలసిందిగా శ్రీ కనుంగో రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

ఎటువంటి జాప్యంలేకుండా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు శ్రీ రాయ్‌ని పిలవాలని తాను భావిస్తున్నానని గవర్నరు తెలియచేశారు.

గవర్నరు సిఫార్సును కేంద్రప్రభుత్వం రేపు పరిశీలించినతరువాత, తనఅభిప్రాయాన్ని తెలియజేస్తుంది.

ఉస్మానియాకు రు. 25 వేలు

శ్రీ అక్కినేని చే

హైదరాబాద్, ఫిబ్రవరి 14

మచ్చనిద్ద సినీ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఉస్మానియావిశ్వవిద్యాలయానికి 25 వేల రూపాయల చెక్కును నేడిక్కడ బహూకరించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ రావాడ సత్యనారాయణకు అయన సినీ చెక్కును అందజేశారు.

శ్రీ నాగేశ్వరరావు అందజేసిన బహుమతిలో రు. 20 వేలు పేద విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకు వుపయోగించడం జరుగుతుంది. మిగతా రు. 5 వేలు విశ్వవిద్యాలయ ఉత్తమ విద్యార్థికి అందజేసే స్వర్ణపతకానికి ఉపయోగించడం జరుగుతుందని శ్రీ రావాడ చెప్పారు.

తన తలన చిత్ర జీవిత రజతోత్సవానికి గాను వసూలు చేసిన విధులనుండి తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి మరి 25 వేల రూపాయలు విరాళంగా యిస్తానని శ్రీ నాగేశ్వరరావు ప్రకటించారు.

అంతకుముందు శ్రీ యం. శ్రీధరరెడ్డి స్వాగతం పలికారు. శ్రీ రమా కాంతారావు వందన సమర్పణ చేశారు.

మానవుని పతనం



సంయుక్త సోషలిస్టు పార్టీలో చీలిక — వార్త.

— By Agreement with Sankar's Weekly

సిరిసిల్లలో 6 వ ప్రదేశ్ రైతు మహాసభ

20 నుండి 22 వరకు కార్యక్రమం వివరాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15

కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో ఫిబ్రవరి 20 నుండి 22 వరకు జరుగనున్న 6వ ప్రదేశ్ రైతునంఘమహాసభ కార్యక్రమం క్రింది విధంగా వుంటుంది

20-2-1970

1. ఉదయం 10.30 గంటలకు శ్రీరాని నారాయణరెడ్డి జెండా ప్రతిష్ఠాపన గావిస్తారు.
2. సంకేత తీర్మానాలు
3. ఎజెండా ప్రతిపాదన
4. సాయంకాలం 3.30 గంటలకు అఖిలభారత రైతునంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎ. అహ్మద్ ప్రారంభోపన్యాసం చేస్తారు.
5. అధ్యక్షోపన్యాసం
6. కార్యకలాపాల నివేదిక.

21-2-1970

ఉదయం 8.30 నుండి 12.30 వరకు కార్యవర్గ నివేదికపై చర్చ-ముగింపు. సాయంకాలం 3.30 నుండి 8 గంటల వరకు తీర్మానాలు.

రాత్రి 9 గంటలకు సాంస్కృతిక ప్రదర్శనలు.

22-2-1970

ఉదయం 8.30 నుండి 12.30 వరకు తీర్మానాలు.

సాయంకాలం 3 గంటలకు నూతన సాధారణసంఘ ఎన్నికలు, అఖిలభారత రైతుమహాసభకు ప్రతినిధుల ఎన్నిక. 4 గంటలకు వూరేగింపు. 6 గంటలకు బహిరంగసభ, 8 గంటలకు సాంస్కృతిక ప్రదర్శనలు.

ప్రతినిధులకు సూచనలు

హైదరాబాదు, ఫిబ్రవరి 15

ఫిబ్రవరి 20 వ తేదీనుండి కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ రైతు మహాసభకు అరుదెంచే ప్రతినిధులకు సూచనలు:

పర్కాలు జిల్లా లు, వరంగల్, ఖమ్మంజిల్లాలనుండి వచ్చేప్రతినిధులు హనుమకొండలో దిగి ఆర్. టి. సి బస్సులో కరీంనగర్ చేరి, అక్కడ బస్సుమారి సిరిసిల్ల వెళ్ళే ఆర్.టి.సి. బస్సులో సిరిసిల్ల చేరాలి.

రాయలసీమనుండి వచ్చే ప్రతినిధులు కామారెడ్డి స్టేషన్‌లోదిగి అక్కడనుండి కామారెడ్డి - సిరిసిల్ల ఆర్. టి. సి. బస్సులో రావాలి.

నల్గొండ, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల ప్రతినిధులు సిద్దిపేట వచ్చి, అక్కడనుండి సైదాపేట బస్సులో సిరిసిల్ల చేరాలి.

19, 20 తేదీలలో కరీంనగర్, సిరిసిల్లలో ప్రతినిధులకు మార్గదర్శకంగా వలంటీర్లు వుంటారు.

ఆరు ఏండ్లకు పైగా ప్రయాణించిన కార్డు

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 15

ఒక పోస్టుకార్డు గమ్యం చేరుకోవటానికి 6 సంవత్సరాల 8 నెలలు పట్టిన ఉదంతం నేడిక్కడ తెలియ వచ్చింది.

ఇక్కడ వార్డి టౌన్‌లో నివసిస్తున్న ఒక శ్రీమతి. ఆమె సోదరుని మరణంపై ప్రసంతాపాన్ని తెలియజేస్తూ ఉషికేష్ నుండి రాయబడిన ఈ ఉత్తరం, ఆమె మరణించిన తరువాత పిన్న ఆమె చిరునామాకు చేరింది. ఉత్తరంపై వ్రాయబడిన చిరునామాలో ఎలాంటి లోపాలు లేవు.

1971 నాటికి ఆహారధాన్యం దిగుమతి నిలువుదల

బెంగుళూరు, ఫిబ్రవరి 15

ఆహారధాన్యం దిగుమతిని 1971 నాటికి నిలివేసే స్థితికి భారతదేశం చేరుకుంటుందని కేంద్ర ఆహారశాఖమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

1971 తరువాత ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవాలనేది ప్రభుత్వ విధానమని ఒక విలేకరి ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన అన్నారు. అందువలన స్వదేశంలోనే ఉత్పత్తులను పెంచుకునేందుకు అన్నిరకాల ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ రామ్ పేర్కొన్నారు.

ప్రజా బాహుళ్యంపై కోర్టు తీర్పుల ప్రభావం

న్యాయమూర్తులకు శ్రీ హిదయతుల్లా మాచన

రాయ్‌పూర్, ఫిబ్రవరి 15

న్యాయం అనేది అలౌకికమైనది కాదని తమ తీర్పు ప్రభావం ప్రజలపై ఏ విధంగా వుంటుందనే విషయాన్ని న్యాయమూర్తులు గమనించాలని సుప్రీమ్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ హిదయతుల్లా నేడిక్కడ తెలియజేశారు.

రాయ్‌పూర్ ప్రెస్‌క్లబ్ అయిన గౌరవార్థం ఏర్పాటుచేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ పై విధంగా తెలియ జేశారు. రాజ్యాంగంలో అంతరాత్మ న్యాయ స్థానం వివరణ యిస్తుందని అన్నారు. రాజ్యాంగం వంటలోనే న్యాయ స్థానాలు పని చేయవలసి వున్నప్పటికి నియమ, నిబంధనలను పాటించటంలో నిర్దిష్టమైన పాత్ర వహించవలసి వుందన్నారు.

వ్యక్తికం, న్యాయస్థానాల పాత్రను వివరిస్తూ దేశంలో ఉన్నత స్థాయి పరిపాలనా ప్రమాణాలను నెలకొనటానికి ఇవి ఉద్దేశించబడినవి అన్నారు.

అల్లీం సాహిత్యాన్ని నిషేధించిన తీర్పుపై తన అభిప్రాయాలను వివరించవలసిందిని కోరగా, ప్రస్తుతమున్న నిబంధనలు సరిపోతాయన్నారు.

మన ప్రాణ మిత్రుడు సాలెపురుగు

కలకత్తా, ఫిబ్రవరి 15

ఇన్నాళ్ళనుండి హానికరమైనదిగా తలంచబడుతున్న సాలెపురుగునిట్టుగు తొలగించకండి. అది భారత ఇంటి రాష్ట్ర పరిశోధనాధికారి డాక్టరు కె. టికాదర్ ఇటీవల యిక్కడ జరిగిన ఒక గోష్ఠిలో సభికులకు సలహా యిచ్చారు.

తరతరాలనుండి ఒక అవసరం నంగానూ, అనకారద్దుకి కలదైనదిగానూ సాలెపురుగునునరగేజీస్తున్నారు. సాలెపురుగు అత్యంకూలమైనదనీ, విషపూరితమైనదనీ కవుడా సమిగట్టుకుని వర్ణించారు. కాని, అది మనకు మంచి స్నేహితుడు, మనకు అతి కృతువులైన కీటకములను అది నాశనము చేస్తాయి. మన వంటచేరను నాశనంచేసే పురుగులను ఆహారంగా తీసుకుంటాయి మనకు, మన పశువులకు రోగాలు కల్గించే జీవులను సాలెపురుగులు పారద్రోలిస్తాయి. అని ఆయన అన్నారు.

ప్రపంచంలో దాదాపు 80 వేల రకాల సాలె పురుగులు వున్నాయి. ప్రపంచంలోని విచిత్రములన్నింటిని యిది నాశనంచేసి భూగోళాన్ని మానవ నివాసయోగ్యం చేస్తున్నాయి అని శ్రీ టికాదర్ తెలియజేశారు.

ప్రాంతీయ కమిటీ అధికారాల విస్తరణ ద్వారా తెలంగాణా సమస్యకు సత్వర పరిష్కారం

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యవర్గం విజ్ఞప్తి: రాజకీయ ఖైదీలకు న్యాయరక్షణ ఏర్పాట్లు

హైదరాబాదు, ఫిబ్రవరి 15

తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధికారాలను విస్తృతం చేసి, మిగులునిధులను లెక్కతేల్చి, ఉద్యోగుల యిబ్బందులను పరిష్కరించటంద్వారా ఎటువంటి జాప్యంలేకుండా తెలంగాణా సమస్యను కేంద్రం, రాష్ట్రప్రభుత్వాలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నేడిక్కడ డిమాండ్ చేసింది.

ఫిబ్రవరి 12 వ తేదీ నుండి ప్రారంభమయిన కార్యవర్గ సమావేశంలో యిందుకు సంబంధించిన తీర్మానాన్ని ఆమోదించారు. కార్యవర్గ నిర్ణయాలను యిరోతమయ్యాన్ని పత్రికలకు విడుదల చేశారు.

నక్సలైట్ల కార్యకలాపాలకు సంబంధించి ప్రభుత్వం అనుసరిస్తున్న దుష్ట వ్యతిరేక నిర్బంధ విధానాలను కార్యవర్గం ఖండించింది. శ్రీ టి. నాగిరెడ్డి తదితరులపై పెట్టిన కుట్రకేసులను వెంటనే ఉపసంహరించాలని కార్యవర్గం డిమాండ్ చేసింది రాజకీయఖైదీ లందరికీ విడుదలచేయాలని శాసనసభ ముందున్న ప్రివెంటివ్ డిటెన్షన్ బిల్లును ఉపసంహరించాలని కార్యవర్గం కోరింది.

రాజకీయ ఖైదీలందరికీ న్యాయ రక్షణ కల్పించేందుకు కార్యవర్గం ఒక కమిటీని నియమించింది. న్యాయ రక్షణ కమిటీలో వున్న 40 మంది సభ్యులలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన అనేకమంది అధ్యక్షులు వున్నారు.

నక్సలైట్ల కార్యక్రమాలను అణచివేతతో ఎదుర్కొంటున్న రాజకీయకార్యకర్తలపై క్రిమినల్ కేసులు పెట్టటం జరిగింది. ఒక శ్రీకాకుళం జిల్లాలోనే 550 మంది పై క్రిమినల్ కేసులు పెట్టారు. శ్రీ నాగిరెడ్డి, మరొక 64 మందిని కుట్ర కేసులో ఇరికించటం జరిగిందని కార్యవర్గం పేర్కొన్నది.

ఈ గ్రూపులతో రాజకీయ విభేదాలవున్నప్పటికి, రాజకీయ కార్యకర్తలందరికీ న్యాయ రక్షణను కల్పించాలని కార్యవర్గం నిర్ణయించింది.

న్యాయ రక్షణ నిధికి విరివిగా విరాళాలు అందివ్వ వలసిందిగా కార్యవర్గం అన్నివర్గాల ప్రజలకు, వ్యక్తులకు విజ్ఞప్తిచేసింది. న్యాయరక్షణ కమిటీ కన్వీనర్‌గా శ్రీ యస్. గిరిప్రసాద్ వుంటారు.

మనవి

మా పాఠకులకు, ఏజంటులకు, చందాదారులకు మనవి చేయునది యేమనగా, ఈ సంచికలో ప్రచురించిన ఆరు ఏండ్లకు పైగా ప్రయాణించిన కార్డు అనే వార్త పొరపాటుగా ప్రచురించబడినది. ఆ వార్త ఈ సంచికలో ప్రచురించబడినది. ఆ వార్త పొరపాటుగా ప్రచురించినందుకు మేము చింతిస్తున్నాము.

హైదరాబాద్‌లో మురార్జీదేశాయ్‌కి నల్లజెండాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15

ఒక సమావేశంలో పాల్గొనేందుకు యిక్కడకు వచ్చిన సిండికేటు కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీదేశాయికి దాదాపు 100 మంది ప్రదర్శకులు నల్లజెండాలు చూపించారు.

వినాదాలుచేస్తున్న ప్రదర్శకులు శ్రీ దేశాయ్‌ని సమావేశస్థలంలోకి పోనివ్వకుండా వెనక్కి నెట్టివేశారు.

ఒక ప్రదర్శకుడు శ్రీ దేశాయ్ మెడకు నల్లజెండాను కట్టేందుకు ప్రయత్నించాడు. మరొక ప్రదర్శకుడు శ్రీ దేశాయ్ నెత్తిపైన వున్న గాంధీ టోపీ లాక్కొని పైకి విసరివేశాడు.

"మురార్జీ దౌన్ దౌన్", జనసంఘ్ స్వతంత్ర, సిండికేటు కూటమి దౌన్ దౌన్, సోషలిస్టు శత్రువు దేశాయ్ వెనక్కి పో అంటూ ప్రదర్శకులు వినాదాలు చేశారు.

సమావేశం హాలులోకి ప్రవేశించబోయేటప్పుడు వచ్చిందిగా శ్రీ దేశాయ్ ప్రదర్శకులకు విజ్ఞప్తి చేశారు. ప్రదర్శకులలో కొంతమంది మహిళలుకూడ వున్నారు. శ్రీ దేశాయి సమావేశం హాలులోకి ప్రవేశించబోయేముందు ప్రదర్శకులు అడ్డుతగిలారు.

ప్రవేశ స్థలంవద్ద దాదాపు రగడ జరిగింది. సమావేశాన్ని ఏర్పాటుచేసిన విద్యార్థులు కష్టంమీద శ్రీ దేశాయిని లోపలికి తీసుకు పోగలిగారు.

ఈ ప్రదర్శన విద్యార్థి, యువజన సమాజాల ఆధ్వర్యాన జరిగింది.

మధ్య దళారుల నుండి బీదలకు రక్షణ

సహకార సంఘాల నిర్వాహకులకు రాష్ట్ర గవర్నర్ శ్రీ కందూభాయ్ దేశాయ్ విజ్ఞప్తి

అమ్మం, ఫిబ్రవరి 15

బీద ప్రజలను మధ్య దళారీలు దోచుకోవటం అనుమతించ కూడదని సహకార సంఘాల నిర్వాహకులకు రాష్ట్ర గవర్నర్ శ్రీ కందూభాయ్ దేశాయి నేడు యిక్కడ విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర, హైదరాబాదు కేంద్ర సహకార యూనియన్లు: తీసుకొని తమనాత ఏర్పాటైన సహకార మహా సభకు గవర్నర్ ప్రారంభోత్సవం గావించారు. ప్రసంగిస్తూ సహకార ఉద్యమం, పంచాయతీవ్యవస్థ బీదవారి అవసరాలను తీర్చగలవని ఆయన అన్నారు.

సహకార సంఘాలు పీడితులకు చేరుకు అంకితం చేయాలని వాటి నిర్వాహకులు విశ్వాసపాత్రులై వుండాలని ఆయనఅన్నారు.

మహారాష్ట్రలో చెరకు ఫ్యాక్టరీలు సహకార రంగంలో నడుపబడుతున్నాయనీ, అక్కడి కూడా ఆ పద్ధతిని అవలంబించటం జరుగుతుందని ఆయన అన్నారు.

చెరకు దరను పెంచ వలసిన అవసరమున్నదనీ, నాగార్జున సాగర్ కాలువల పూర్తి అయిన తమనాత చెరకు ఫ్యాక్టరీలకు కావలసినంత చెరకు లభించగలదని ఆయన అన్నారు.

బ్యాంకులు తిరిగి జాతీయం చేయబడినందువల్ల చిన్న రైతులకు, లఘుపరిశ్రమల దారులకు ఎక్కువ నిధులు లభిస్తాయని తద్వారా దాని ఆర్థికపరిస్థితి మెరుగౌతుందని గవర్నర్ అన్నారు.

వరకు రాష్ట్ర తన ముఖ్యమంత్రి శ్రీ జె. వరసింగరావు అధ్యక్షత వహించారు.

ఉక్క ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో గుత్త ధోరణులను అరికట్టేందుకు కొన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అన్నారు.

సహకార సంఘాలవల్ల కలిగే లాభాలను ప్రచారంచేసి దాని విస్తరణకు పాటుపడాలని శ్రీ రావు అన్నారు.

సభకు రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం, పంచాయితీశాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి తదితరులు రాష్ట్రం నలుమూలల నుండి ప్రతినిధులు హాజరైనారు.

'బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వానికి ప్రమాదం లేదు'

జగ్‌జీవన్‌రామ్ ప్రకటన

బెంగుళూరు ఫిబ్రవరి 15

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తెలంగాణా ప్రాంతానికి చెందిన శాసనసభ్యులు ప్రతిపక్షంలో కూర్చున్నందువల్ల శ్రీ బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గానికి పెద్ద సమస్యగా ఎదురవదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్ రామ్ నేడిక్కడ తెలియజేశారు.

ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనటానికి శ్రీ రెడ్డి మంత్రివర్గం సంసిద్ధంగా వుందని చెప్పారు.

తెలంగాణా టీచర్ల నిరవధిక సమ్మె

మార్చి రెండవ వారం నుండి

హైదరాబాద్, ఫిబ్రవరి 15

ఉపాధ్యాయులకు కొఠారి కమిషన్ స్కేళ్ళను అమలు పరచాలని కోరుతూ మార్చి రెండవవారం నుండి నిరవధిక సమ్మెను ప్రారంభించేందుకు సంసిద్ధం కావలసిందిగా తెలంగాణా ప్రాంతంలో 50 వేల మంది ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యంవహిస్తున్న స్టేట్ టీచర్స్ యూనియన్ నేడుపిలుపిచ్చింది.

తెలంగాణా ప్రాంతంలోని 9 జిల్లాలలో నిర్వహించిన సమ్మె బ్యాలట్ పరికాల ఎన్నిక సానుకూలంగా యీ నిర్ణయం చేయటం జరిగిందని యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ పి. రామబ్రహ్మం నేడిక్కడ తెలియచేశారు. 91శాతం ఉపాధ్యాయులు సమ్మెకుఅనుకూలంగా వున్నారని ఆయన అన్నారు.

ఉపాధ్యాయులపట్ల రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపట్ల విసుగుచెందిన యీ నిర్ణయం తీసుకున్నట్లు సమావేశమయిన కార్యవర్గం అనుమతిని తెలియజేసింది. నిరవధిక సమ్మె కార్యక్రమాన్ని రూపొందించి, దానిని అమలు పరిచేందుకు కార్యవర్గం ఐదుగురు సభ్యులతో ఉపసంఘాన్ని నియమించింది.

అన్ని ట్రక్కులని, ట్రాక్టర్లని, కార్లని, టైనమోలు, ఆల్టర్‌నేటర్లు, సెల్ఫు మోటార్లు, ఓల్టేజి రెగ్యులేటర్లు, హార్నస్ రీ కండిషనింగ్‌చేసి, జర్మన్ బాష్ మిషన్లపై డెస్టింగ్ చేసెదము. ఆటో ఎలెక్ట్రికల్ డెస్టింగ్ జర్మన్ బాష్ మెషీన్లు ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా మేము స్థాపించినాము. టైనమో ఓల్టేజి రెగ్యులేటరు ఒకేదఫా చెక్ చేయించుకొనవలెను.

ఫోను : 4250 | గ్రాము : ప్రెసిషన్

శ్రీ దుర్గా డీసెల్ హౌస్

ఆటో ఎలక్ట్రికల్ సర్వీసింగ్ స్టేషన్

గోపాలరెడ్డి రోడ్ — విజయవాడ 2.

కాంగ్రెస్, బి. కె. డి. మధ్య ఒప్పందం

యు. పి. లో ప్రభుత్వ ఏర్పాటుపై

లక్నో, ఫిబ్రవరి 14

ఉత్తర ప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసే విషయంపై కాంగ్రెస్, బి. కె. డి. ల మధ్య పూర్తి ఒప్పందం కుదిరింది.

ఈ విషయాన్ని బి. కె. డి. నాయకుడు, తరబీసింగ్. సర్వ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డి.పి.మిశ్రా ఒకేసారి ప్రకటించారు.

గత రెండురోజులుగా జరిపిన చర్చలో శ్రీ డి పి మిశ్రా కీలకమైన పాత్ర వహించారు.

తరబ్ సింగ్‌తో సంప్రదించిన మీదట యు. పి. సి. సి. అధ్యక్షుడు కమలాపతి త్రిపాఠీ రేపు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేస్తారు.

ఒప్పందం వివరాలను తెలియ చేయడానికి కమలాపతి త్రిపాఠి నిరాకరించారు.

"ఒప్పందం ఏకపక్షంగా రూపొందింపబడుతుందా?" అనిమాత్రం అన్నారు.

ఒప్పందం జరుగుతుందని మాత్రమే ప్రకటించ వలసిందిగా కూడా చెప్పారు. అంతకంటే యీ రాత్రి యింకేమీ చెప్పలేను.

యు. యన్. ఐ. విలేకరి యింకా యిలా వ్రాస్తున్నారు:

ఉత్తర ప్రదేశ్‌లో మంత్రివర్గం ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లను చొచ్చుకోవాలో రేపు ప్రకటిస్తామని భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షుడు చరణ్‌సింగ్ నేడు చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హామీతో మీరు నిర్ణయాన్ని వాయిదా వేశారా అన్న ప్రశ్నకు సమాధానం చెప్పడానికి నిరాకరించారు.

రాష్ట్ర బి. కె. డి. కార్యవర్గం, శాసన పక్ష పార్టీ సంయుక్త సమావేశం తరువాత ఆయన విలేకరి గోష్ఠిలో ప్రసంగించారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసే సమస్యపై ఆయనకు యీ సమావేశం అధికారం యిచ్చింది.

చరణ్‌సింగ్‌కు మధోక్ బెదిరింపు

బొంబాయి, ఫిబ్రవరి 14

కాంగ్రెస్‌లో గనుక పొత్తు కుదుర్చుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని శ్రీచరణ్ సింగ్ గనుక ప్రయత్నిస్తే ఉత్తరప్రదేశ్ జనసంఘ్ ఆతనికి మద్దతు యివ్వదని జనసంఘ్ నాయకుడు శ్రీ బలరాజ్‌మధోక్ నేడిక్కడ చెప్పారు.

ఈ విషయమై శ్రీ మధోక్ ఒక ప్రకటన చేశారు.

ప్రజాసమ్మతివర్గంతో కలసి పెలసి పని చేయాలని శ్రీ చరణ్‌సింగ్ ప్రయత్నం చేయటం ఆయన స్నేహితులకు, అభిమానులకు రిక్తమైన విభ్రాంతి. ఆశ్చర్యం కల్గించింది శ్రీ మధోక్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ చరణ్‌సింగ్ గనుక మళ్ళీ అవతలి పక్షం (కాంగ్రెస్)లోకి వెళ్ళితే తీవ్రమైన పరిణామాలు వుత్పన్న మవగలవని ఆయన హెచ్చరించారు.

శ్రీ చరణ్‌సింగ్‌పై విశ్వాసంగాని, ఉత్తరప్రదేశ్‌లో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచాలనిగాని ప్రధాన మంత్రికి లేదని ఈ సందర్భంగా శ్రీమధోక్ అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో పరిస్థితి అధికారం గనుక పిడ్డింగరపోతే, రాష్ట్రపతి పరిపాలన మంచిదని ప్రధాని భావిస్తున్నారని ఆయన అన్నారు.

ఉత్తర ప్రదేశ్ పరిణామాలు

విజలింగప్ప ఆశాభంగం

బెళ్గాం, ఫిబ్రవరి 14

కాంగ్రెస్‌లో శ్రీ చరణ్‌సింగ్ పొత్తు కుదుర్చుకున్నారన్న వార్త గనుక నిజమైతే రాజకీయ నాయకులన్నిన, రాజకీయ పార్టీల పైన ప్రజలకు త్వరలో విశ్వాసం పోగొడదని సిండికేట్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ చెప్పారు.

రాజకీయమైన ఇతర రకాలైన ఒత్తిడులు రాజకీయాల నిలువలను తగ్గించివేశాయని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పరిస్థితి గూర్చి మాట్లాడుతూ కాంగ్రెస్‌లో అంతఃకలహాలు ఏర్పడినవటానికి ఇది గుర్తన్నారు. ఆ రాష్ట్రంలో 'ఆయారామ్‌లు, గయారామ్'లు ఎంతోమంది ఇదివరకు వున్నారని. ప్రస్తుతం గూడ అది పరిస్థితి ఏర్పడితే ఆశ్చర్యపడ నక్కరలేదన్నారు.

ప్రస్తుతం నిర్ణయించిన సంక్షోభానికి మధ్యంతర ఎన్నికలు పరిష్కార మార్గం కావచ్చని ఆయన అన్నారు.

ప్రత్యేక ప్రదర్శనలు

శ్రీ నిజలింగప్పకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగిన సందర్భంగా 22 మంది వ్యక్తులు గాయపడ్డారు. వీరిలో 18 మంది పోలీసులు వున్నారు. బెల్గాం మహారాష్ట్రకు చెందాలంటూ మహారాష్ట్ర ఏకీకరణ సమితి యీరోజు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపింది. 'నిజలింగప్ప వెళ్ళిపోవాలి'అంటూ నినాదాలు యివ్వబడ్డాయి.

గవర్నర్‌కు త్రిపాఠి లేఖ

లక్నో, ఫిబ్రవరి 14

మంత్రివర్గాన్ని ఏర్పరచడంలో భారతీయ క్రాంతిదళ్ నాయకుడు శ్రీ చరణ్‌సింగ్‌కు బలపరచాలని తమపార్టీ నిర్ణయించిందని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి నేటి రాష్ట్రపతి గవర్నర్ శ్రీ గోపాలరెడ్డికి ఒక లేఖ వ్రాశారు.

శాసనసభలో ఏకైక పెద్ద పార్టీ తమది కాబట్టి ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిన తమకి అవకాశమివ్వాలని శ్రీ త్రిపాఠి లేఖలో గవర్నర్‌కు చేసిన విజ్ఞప్తిని ఉపసంహరించుకున్నారు.

రాష్ట్ర కాంగ్రెస ప్రధాన కార్యదర్శి జగదీష్‌ప్రసాద్ అగర్వాల్ శ్రీ త్రిపాఠి లేఖను గవర్నర్‌కు అందజేశారు.

శ్రీ అగర్వాల్ తదుపరి శ్రీ చరణ్ సింగ్‌ను కలుసుకొని అర్ధగంటసేపు చర్చించారు.

గవర్నర్‌కు సిండికేట్ నాయకుల వినతి

శాసనసభను త్వరలో సమావేశ పరచాలన్న తమ కోర్కెను గవర్నర్‌కు వివరించేందుకు ఉత్తర ప్రదేశ్ సిండికేట్ నాయకులు మోహనలాల్ గౌంజు, టి. యన్. సింగ్ కృష్ణానంద్‌రాయ్‌లు నేడు గవర్నర్‌ను కలుసుకున్నారు.

శాసనసభ సమావేశం తేదీ నిర్ణయానికి గాను వివిధ రాజకీయపార్టీల నాయకులను రేపు సమావేశపరచవలసిందిగా స్పీకర్‌ను శాసనసభాధి చైర్మన్‌కు సలహా యివ్వాలని తాము గవర్నర్‌ను కోరామని వారు పత్రికల వారితో చెప్పారు.

రమేష్‌సిన్హా ఆశాభావం

పండ్రాదారిమీద్దు జాతీయకరణ బంకు బాములు పంపిణీ వీరంకు సహాయం వంటి వాని విషయంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ చేసిన ప్రధాన ప్రకటనలు అమలుజరుపవ బడతాయని రాష్ట్ర ప్రజలు ఆశిస్తున్నారు అని కమ్యూనిస్టు నాయకులు శ్రీ రమేష్‌సిన్హా నేడు లక్నోలో బి. కె. డి. కాంగ్రెసల ఒప్పందంపై వ్యాఖ్యానిస్తూ చెప్పారు.

ఆర్థికమంత్రి బెదిరింపు

సి. బి. గుప్తా నాయకత్వాన గల పార్టీలో నున్నప్పటిన మంత్రుల ప్రాతినిధిత్వ ఒకటం జరిగకు వచ్చిన తమపరి చరణ్ సింగ్ ప్లేటు ఫిరాయించారని అందరికీ స్పష్టపడిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ లక్ష్మీరామన్ ఆచార్య (సిండికేట్) అన్నారు.

శ్రీ చరణ్‌సింగ్ ప్రయత్నాలు సఫలీకృతం కావడానికి ప్రజలు, శాసనసభ్యులు అనుమతించబోరని బెదిరించారు. ప్రజాతంత్ర పార్టీల సమిష్టి ప్రయత్నాలవలన రాష్ట్రంలో ప్రాతినిధి సోషలిస్టు కార్యక్రమంతో సుస్థిర ప్రభుత్వం ఏర్పడగలదన్నారు.

బి. కె. డి, సిండికేటు నాయకులకు యు. పి గవర్నరు ఆహ్వానం

లక్నో, ఫిబ్రవరి 15

మంత్రివర్గం ఏర్పాటుపై సంప్రతింపులకు ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ బి గోపాల రెడ్డి, బి. కె. డి నాయకులు శ్రీ చరణ్‌సింగ్, సిండికేట్ నాయకులు శ్రీ గిరిధరలాల్‌లను ఆహ్వానించారు.

నాయకులిద్దరు గవర్నరును సాయంత్రం కలుసుకున్నారు.

తనను బలపరిచేపార్టీల సభ్యుల పేర్ల జాబితాను ఫిబ్రవరి 17వ తేదీ ఉదయం 10 గంటలలోపు అందచేయవలసిందిగా గవర్నరు తనను కోరారని సమావేశానంతరం శ్రీ చరణ్ సింగ్ పత్రికా విలేకరులకు తెలియచేశారు.

రాష్ట్ర లెజిస్లేచర్ సంయుక్త సమావేశాన్ని ఏరోజు పిలవవలసిందీ సూచించవలసిందిగా గవర్నరు కోరారని, ఫిబ్రవరి 26 వ తేదీన సమావేశం జరపవలసిందిగా తాను సూచించానని బి కె.డి నాయకుడు అన్నారు.

సభ్యుల పేర్లజాబితా అవసరం లేదని, పార్టీల వారి పేరవాలను అందచేయమని గవర్నరు కోరారని అన్నారు.

ప్రస్తుతం మీకు ఎంత బలం వున్నదని విలేకరులు ప్రశ్నించగా తమపార్టీసభ్యులు 93 మందితో కలసి బి. కె. డి. కాంగ్రెసుల బలం 240 అని శ్రీ చరణ్‌సింగ్ అన్నారు.

తదుపరి శ్రీ గిరిధర్‌లాల్ వ్యక్తిగా విలేకరులను కలుసుకున్నారు. ఫిబ్రవరి 17 వ తేదీన తిరిగి తనను కలుసుకో వలసిందిగా గవర్నరు కోరారని శ్రీ లాల్ తెలియ చేశారు.

గవర్నరును కలుసుకొన దోయిముందు విపక్ష పార్టీల ప్రతినిధులు శ్రీ గిరిధర్ లాల్‌ను కలుసుకొని సంప్రతింపులు జరిపి పోయారు.

శ్రీ లాల్‌ను కలుసుకున్న వారిలో శ్రీమతి సుచేత కృపలాని, రాజ్‌నారాయణ్, యాదవ ప్రసాద్ త్రిపాఠి (జనసంఘ్) బనారిదాసు తదితరులు వున్నారు.

1971 లో ప్రత్యేక తపాలా బిళ్లలు

పథకానికి తుదిరూపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

1971 లో విడుదల చేయవలసిన ఏడు ప్రత్యేక తపాలాబిళ్ల ఎంపికకు తంతి తపాలాశాఖ తుదిరూపమిచ్చింది

ఇందులో బుద్ధజయంతి ప్రముఖ ప్రస్తావన గౌరవార్థం విడుదల చేయబడుతాయి.

మరొకటి బిళ్లలో ఒకటి బాలల దినోత్సవం. మరొకటి జాతీయ పాయుష్యదినం పాటింపుగోజు విడుదలకాగలదు.

శ్రీ అజీజ్‌సైత్ కాంగ్రెస్‌లో చేరిక

బెంగుళూరు, ఫిబ్రవరి 15

మైసూరు శాసనసభ యస్. యస్. పి. సభ్యులు శ్రీ అజీజ్‌సైత్ కాంగ్రెస్‌లో చేరటంవల్ల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ హర్షాన్ని వెల్లడించారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ మద్రాసు దయలు దేరటానికి ముందు శ్రీ సైత్ ఆయనను కలుసుకున్నారు

శ్రీ సైత్, మైసూరుపట్టణ ఎస్. ఎస్. పి. శాఖ చైర్మన్ శ్రీ యం. శివన్‌లకు శ్రీ జగ్‌జీవన్‌రామ్ పూలమాలలను వేసి, కాంగ్రెసులో చేరాలన్న వారి నిర్ణయంపట్ల హర్షాన్ని వెల్లడించారు.

మైసూరు మునిసిపల్ కౌన్సిల్‌లోని ముస్లిం యస్. యస్. పి సభ్యులు, ఒక ఇండిపెండెంటు సభ్యునితో సహా కాసు కాంగ్రెస్‌లో చేరుతున్నామని శ్రీ యు కు. టు సైత్, శివన్‌లు విన్న మైసూరులో ప్రకటించారు.

శ్రీ సైత్ కాంగ్రెసులో చేరడంతో మైసూరు శాసనసభలో యస్. యస్. పి. బలం 4 కు తగ్గిపోయింది. ప్రధాన ప్రతిపక్షంగా వున్న కాంగ్రెసు బలం 25 కు పెరిగింది.

సుప్రీంకోర్టు తీర్పుపై ఖాడిల్కర్ వ్యాఖ్యలకు సిండికేట్ ఖండన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 15

బ్యాంకుల జాతీయకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ చేసిన వ్యాఖ్యలను సిండికేట్ ప్రధాన కార్యదర్శులు శ్రీ ఎస్ డి. మిశ్రా, పి. వెంకట సుబ్బయ్యలు తమ పదవులకు రాజీనామా చేస్తారని వారు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పువల్ల న్యాయస్థానాలకి వుండే గౌరవం, ప్రతిష్ఠ ఏమీ పెరగదని, శ్రీ ఖాడిల్కర్ తీర్పుపై వ్యాఖ్యానిస్తూ తెలియజేశారు.

శ్రీ ఖాడిల్కర్ చేసిన వాఖ్యలకు శ్రీమతి, శ్రీవెంకటసుబ్బయ్యలు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ విషయాన్ని వాళ్ల మెంటలో ప్రస్తావించడం జరుగుతుందని తెలియజేశారు.

రాజకీయ, శాస్త్రీయ దృక్పథం అవశ్యకత

యువజనులకు శ్రీ ఖాడిల్కర్ పిలుపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

సమకాలీన ప్రపంచాన్ని రాజకీయ శాస్త్రీయ దృక్పథం నుండి చూడాలని, అప్పుడే పురోగతికి కొత్త విజ్ఞానం, ఆశ కలుగుతుందని కేంద్ర ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ యువకులకు నేడు విజ్ఞప్తి చేశారు.

అఖిల భారత విద్యార్థి కాంగ్రెస్ ఏర్పాటు చేసిన "లెనిన్ సదస్సులోని ప్రసంగం" అన్న అఖిల భారత యువజన సదస్సును ఆయన ప్రారంభించారు.

పంకుచితమైన ప్రాంతీయ తత్వాల బారి నుండి విముక్తులై మారు. పరిపక్వతకోసం పోరాటం చేయవలసిందిగా ఆయన పిలుపు యిచ్చారు.

లెనిన్ శతజయంతి సంవత్సరం పండగ్గా ఏర్పాటు చేసిన యీ పదస్సుకు ప్రసంగ వ్యాపితంగా 125 మంది విద్యార్థులు, రచయితలు, న్యాయవాదులు హాజరవుతున్నారు.

ఖాడిల్కర్ తన ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

"తన ప్రజల సమాజాన్ని పునర్నిర్మించి ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికి ప్రయత్నించి చివరి ప్రసంగాన్ని మార్పు చేయగల ఒక కేంద్రాన్ని నిర్మించడంలో రోహణం చేయగలదని లెనిన్ తెలుసుకున్నారు. లెనిన్ మహోన్నత విప్లవకారుడు. మేధావి, నూతన ప్రపంచ పిత. మార్క్సు పూజించదగిన తన దేశాన్ని తీర్చి దిద్దడానికి లెనిన్ ప్రయత్నించారు.

మానవ జాతిని రేపు దిద్దాలని మహాత్మా గాంధి పలికి, లెనిన్ ప్రయత్నించారు. అట్టి బలం విస్తరించుండు. మానవజాతి భవిష్యత్తు పట్టుపడేలా చేయడానికి పూర్వదిన చరిత్ర కారులు తత్వవేత్తలు బయిలుదేరారు. అయితే 1903 లో లెనిన్, లిటిష్ సామ్రాజ్యం త్వరలో అంతం అవుతుందని చెప్పారు."

కేంద్ర హోంవ్యవహారాల మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్, శశిభూషణ్ ప్రభృతులు యీ సమావేశాలలో ప్రసంగించారు.

జైపూర్‌లో సంపూర్ణ బంద్

జైపూర్, ఫిబ్రవరి 15

జైపూర్‌లో నేడు బంద్ పాటికి సూచి పాళ్ళు విజయవంతమైంది.

విద్యార్థి సమన్వయ సంఘం ఈ బంద్ పిలుపు ఇచ్చింది.

కాలేజ్‌లో గాయపడ్డ విద్యార్థి శ్రీ దిలీప్ సింగ్ మరణించినందు వల్ల ఈ బంద్ పిలుపు యివ్వబడింది.

బలరాజ్ మధోక్ ప్రమాదకర సిద్ధాంతం

అరుణా అసఫ్ అలీ తదితరుల ఖండన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

భారతదేశంలో ముస్లింలను భారతీయకరణ చేయనంతవరకూ మత కల్లోలాలు సంభవిస్తూనే వుంటాయన్న జనసంఘ్ నాయకుడు శ్రీ మధోక్ ప్రకటనలను శ్రీమతి అరుణా అసఫ్ అలీ, మరో ఆరుగురు రాజకీయ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ, ఇటువంటి ప్రమాదభరిత సిద్ధాంతాల్ని, విషపూరిత ప్రచారాన్ని ఆదుపులో పెట్టవలసిందిగా కేంద్ర హోం మంత్రిని నిన్న ఇక్కడ డిమాండ్ చేశారు.

భారతదేశంలోవున్న ముస్లింలలో 93 శాతం మంది పాకిస్తాన్‌కే ఓటువేశారని చెప్పడం పూర్తిగా ఆధార రహితమని ఒక సంయుక్త ప్రకటనలో వారు పేర్కొన్నారు. స్వాతంత్ర్యం రాక పూర్వం పరిమిత ఓటింగ్‌లో 85 శాతం మంది ముస్లింలు ముస్లింలీగ్‌కు ఓటువేశారని. వయోజన ఓటింగ్ వున్నట్లయితే పరిస్థితి మారాలా వుండేదని వారు ప్రకటనలో తెలియ చేశారు.

ప్రజాస్వామ్య, లౌకిక భావాలుగల ప్రజలందరూ ఈ ప్రమాదకర సిద్ధాంతాన్ని అర్థంచేసుకుని, ఈ నయా ఫాసిస్టుల నక్కలను ఎదుర్కోవాలని ప్రకటన విజ్ఞప్తి చేసింది.

ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో శ్రీయుతులు సుశీల్-భట్టాచార్య (ఆర్.ఎస్.పి) పరుగి (కమ్యూనిస్టు), రాధికరణ అగర్వాల్ (రిటై మాజీ మేయర్), ఎం. ఎం. అహమ్మద్ (మాజీ ఫీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్), శివచరణ గుప్తా (రిపబ్లికన్ పార్టీ) దూబేజీ (రిపబ్లికన్ పార్టీ) వున్నారు.

సిండికేట్‌కు శాసనసభ్యుని సలాం

వారణాసి, ఫిబ్రవరి 14

శాసనసభ్యుడు శ్రీ అమరనాథ్ దూబే సిండికేట్‌లో సంబంధాలు తెంచుకున్నారు.

కాంగ్రెస్‌లోని ఏ గ్రూపుతోనూ సంబంధాలు లేకుండా ఇండిపెండెంటుగా వుంటానని ఆయన ప్రకటించారు.

శ్రీ దూబే ఉత్తరప్రదేశ్ శాసనసభ సభ్యుడు.

కొచ్చిన్ రిఫైనర్ విస్తరణకు నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

కొచ్చిన్ నూనె శుద్ధి కర్మాగారం ఉత్పత్తి శక్తిని 2.5 మిలియన్ టన్నుల నుండి 3.5 మిలియన్ టన్నులకు పెంచాలని నిర్ణయించారు.

విస్తరణ కార్యక్రమం అమలుచే ప్రారంభమైంది ఈ కార్యక్రమం 1972 నాటికి పూర్తవుతుంది.

దాదాపు ఒకటికి 1.38 డాలర్ల ప్రకారం ముడినూనెను దిగుమతి చేసుకొనేందుకు పిలిపిన్స్ పెట్రోలియం కంపెనీతో కొచ్చిన్ కర్మాగారానికి దీర్ఘకాలికి ఒప్పందం వుంది. కానీ భారతదేశంలోని ప్రముఖ పెట్రోలు రంగంలో వున్న మూడు నూనె కంపెనీలకు సరఫరా చేసే ముడినూనె ధరను తగ్గించడం వల్ల కొచ్చిన్ కర్మాగారం దిగుమతి చేసుకొనే ముడినూనె ధరను కూడా బారెల్ ఒకటికి 1.34 డాలర్లకు తగ్గించడం జరిగింది

ఈ ధరను ఇంకా తగ్గించేదానికి అవకాశాలు కలవని నూనె శుద్ధి కర్మాగారం ప్రతినిధి ఎత్తికా విలేకరులకు తెలియజేశారు.

కొచ్చిన్ ఎరువుల కర్మాగారం

ప్రభుత్వరంగంలో నిర్మిస్తున్న కొచ్చిన్ ఎరువుల కర్మాగారం ఈ సంవత్సరం సెప్టెంబరులో ఉత్పత్తిని ప్రారంభిస్తుంది. సంవత్సరానికి 3.3 లక్షల టన్నుల యూరియాను ఉత్పత్తి చెస్తుంది. ఈ కర్మాగార నిర్మాణానికి 45 కోట్లు ఖర్చవుతుంది.

మొదట నిర్ణయించిన ప్రకారం 1969 నాటికి ఈ కర్మాగార నిర్మాణం పూర్తి కావలసి వుంది, కాని కొన్ని కారణాలవల్ల ఆలస్యం జరిగింది. కర్మాగార నిర్మాణానికవసరమగు సాధన సామగ్రిలలో 40 శాతం భారతదేశంలో ఉత్పత్తి అయినవి.

రెండవదశ పూర్తి అయినట్లయితే ఈ కర్మాగారం సంవత్సరానికి 7.5 లక్షల టన్నుల యూరియాను ఉత్పత్తి చేస్తుంది.

కేరళ కాంగ్రెస్, ముస్లిమ్‌లీగ్‌లకు నంబూద్రిపాద్ ఎర

తిరువనంతపురం, ఫిబ్రవరి 14

కేరళలో "ప్రస్తుతం వున్న రాజకీయ అస్థిరస్థితిని" అంతం చేయడానికి కేరళలోని శక్తుల విభజన అవసరం అని మార్క్సిస్టు నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ ఒక ప్రకటనలో తెలిపారు

ఈ కారణంగానే రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరగాలని తమ పార్టీ అంటున్నదని అన్నారు.

మధ్యంతర ఎన్నికలు జరిగితే పైశక్తులు పొత్తులో తమ తమ స్థానాలు చేజిక్కించుకోవడానికి ప్రయత్నిస్తాయని, కేరళ కాంగ్రెస్‌లు గూడా నిర్ణయించాలని అన్నారు.

పోర్టబుల్ హెలికాప్టర్

మాస్కో, ఫిబ్రవరి 15

చేతితో పట్టుకెళ్ళగలిగే వీలైనంత తేలిక రకమైన హెలికాప్టరును సోవియట్ తయారుచేసింది. ఇందులో గంటకు 100 మైళ్ళ వేగంతో ఒకరు ప్రయాణం చేయవచ్చు

మోటారు సైకిల్ మాదిరిగా దీనిని అతి సులభంగా ఆడుపులోపెట్టి వీలుంటుంది

ఈ హెలికాప్టరును "బూరిస్టు" అని నామకరణం చేశారు.

ఈ హెలికాప్టరు దిగేందుకు, లేదా ప్రయాణాన్ని ప్రారంభించేందుకు మూడు నలభై మీటర్ల స్థలం సరిపోతుందని టాస్ ప్రకటించింది.

ఈ హెలికాప్టరు భారాలను మూడు విమిషాల్లో బిగించి ప్రయాణానికి సిద్ధం చేయవచ్చు.

విద్యా మంత్రి వద్దకు పబ్లిషర్ల ప్రతినిధివర్గం

విజయవాడ, ఫిబ్రవరి 15

అఖిలభారత పబ్లిషర్స్, బుక్ సెల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధివర్గం అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. రావు నాయకత్వాన యీ నెల 3, 4 తేదీలలో హైదరాబాదులో విద్యా మంత్రికి, పబ్లిషర్సు డైరెక్టరును, పబ్లిక్ లైబ్రరీల డైరెక్టరుని కలుసుకుని పుస్తక పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై మెమోరాండం సమర్పించారు.

మార్చి 1న విజయవాడలో జరిగే మహాసభకు వారిని ఆహ్వానించారు.

ఆస్తిహక్కు రద్దుకు మైసూర్ సిండికేట్ వ్యతిరేకత

బెల్గాం, ఫిబ్రవరి 15

రాజ్యాంగం నుండి ప్రాథమిక హక్కుగా ఆస్తి హక్కును తొలగించే ప్రయత్నాలను అండిస్తూ, మైసూరు సిండికేటు కాంగ్రెసు అధ్యక్షుడైన దేవరాజ్ అర్స్ ప్రభుత్వానికి రాజకీయ మహాసభ వేడుక తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రధాన రాజకీయ తీర్మానానికి డాక్టర్ తిమ్మగౌడ్ ప్రతిపాదించిన సవరణను మహాసభ ఆమోదించింది. ఆస్తి, ఆదాయాలపై పరిమితి విధించాలంటూ ప్రవేశపెట్టిన మరొక సవరణను తరువాత ఉపసంహరించుకున్నారు.

దేశంలో సుస్థిరమైన, అభ్యుదయకర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిండికేటు కాంగ్రెసుచేసే ప్రయత్నాలను, సిద్ధపడుతున్న తీర్మానంలో ప్రకటించారు. జారీయి వ్యతిరేక అభివృద్ధి నిరోధక శక్తులు మతతత్వ శక్తులు పెచ్చరిగేలాగు సమావేశం తాండోసను వ్యక్తం చేసింది.

కమ్యూనిస్టులతోను, మత తత్వ శక్తులతోను కలుస్తున్నందుకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధిని తీర్మానంలో విమర్శించారు.

శ్రీ వీరేంద్ర పాటిల్ నాయకత్వాన గల రాష్ట్ర మంత్రి వర్గం, మైసూర్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల మధ్య వున్న సుహృద్భావ సంబంధాల పట్ల తీర్మానం సంతృప్తిని ప్రకటించింది.

అధునీకరణ

ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

అధునీకరణ అనేది దిగుమతి చేసుకొనేది కాదని, అందరికి దేశంలోనే తగిన కృషి జరగాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ అన్నారు.

వైద్య పరిశ్రమ, వైద్య పరిశోధన సంస్థకు నేడు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ అమె యీ విషయాన్ని చెప్పారు.

"మన ఆవరణలో లభ్యమయ్యే మొక్కల వైద్యం కాదని, ఇతరులకై ఎదురుచూస్తుంటాం. ఇదికూడదనుకు.

మనకు సులభంగా లభ్యమయ్యే వాటిని సద్వినియోగపరచుకొనటమే నిజమైన అభివృద్ధి" అని ఆమె అన్నారు.

టర్కీ ప్రభుత్వ రాజీనామా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

టర్కీ ప్రధాని సులేమాన్ దెమిరాల్ తన ప్రభుత్వ రాజీనామాను అధ్యక్షుడు సునాయ్‌కి సమర్పించారని బి.బి.సి. తెలిపింది.

పార్లమెంటులో అడ్జెట్ ప్రతిపాదనలపై ప్రభుత్వం ఓటమి పొందడంతో ప్రధాని రాజీనామా చేశారు.

ప్రధానిపై వాజ్‌పాయ్ దూషణలు:

విజయవాడ బహిరంగసభలో

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 14

ప్రభుత్వంపైనేకాక కాంగ్రెసు సంస్థపై అధికారం నాగిందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తలపోసిందనీ, రేడియో సౌకర్యాలను, పత్రికలను తన ప్రచార సాధనాలుగా వినియోగించుకునేందుకు విధేయత వర్గాలను చేపట్టిందని అఖిల భారత జనసంఘ్ పార్టీ అధ్యక్షులు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పాయ్ నేడిక్కడ ఆరోపించారు.

హైదరాబాదులో గాంధి మ్యూజియం హైస్కూలు ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ సోషలిజం పేరుతో అన్ని రంగాలనూ ప్రభుత్వం చేతిలో పెట్టుకొని, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని నాశనం చెయ్యటాన్ని తమ పార్టీ అంగీకరించదని శ్రీ వాజ్‌పాయ్ చెప్పారు. ప్రైవేటు పెట్టుబడిదారీ విధానం ప్రభుత్వీకరణ రెంటికీ ఏదో ఒక పద్ధతికాక రెండూ కలసి పోటీపడి దేశాభివృద్ధికి పాటుపడాలన్నది తమ లక్ష్యమన్నారు.

దేశంలో కాంగ్రెసు చీలటానికి కారణం సిద్ధాంతపరంకాదనీ, అధికార ప్రాప్తి కొరకు మాత్రమేనని అన్నారు. ప్రధాని బ్యాంకుల జాతీయకరణ రాజకీయ కారణాలపై గావించిందన్నారు.

"బ్యాంకుల జాతీయం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు వెల్లడి దాన్ని మన్నించక. ప్రభుత్వం తిరిగి ఆ బ్యాంకులను జాతీయంచేస్తూ ఆర్డినెన్స్ గావించటం విపరీతకరం. ఈసారికూడా సుప్రీంకోర్టులో ఈ విషయమై సవాలు చేయండి తిరిగి సుప్రీంకోర్టు ఈ ఆర్డినెన్స్‌కూడా చెల్లదని కొట్టివేస్తే ఇందిరా ప్రభుత్వం ఏంచెయ్యగలదూ అమె రాజీనామా ఇవ్వాలితప్ప ఇంకేమీచెయ్యలేదు.

ఆదు రోజులలో పార్లమెంటు సమావేశం కానుండగా పార్లమెంటుతోసంప్రదించకుండా ఈ విధంగా ఆర్డినెన్స్ గావించటం ఘోరం, శాసనం గావించే అధికారంఉన్నపార్లమెంటు తర్వ, న్యాయసమ్మతమా, కాదా తీర్పువిచ్చేది సుప్రీంకోర్టు. ఈ రెంటి పైనా ఉన్నతమైనది రాజ్యాంగం. రాజ్యాంగాన్ని సవరించేందుకు కావలసిన శక్తి వంతు పెజారిటీ ఇందిరా గాంధికి ప్రస్తుతం లేదు."

"రాష్ట్రపతి ఎన్నికల విషయమై విజయలక్ష్మన్న ముందు ఇందిరాగాంధి వాతో మాట్లాడింది. అమె ఉద్దేశంలో అన్నదు రాష్ట్రపతి స్వరణ్‌సింగ్‌ను చెయ్యాలన్నది. అయితే పార్లమెంటులో బోర్డు జగ్‌జీవన్‌రామ్‌ను సమర్థించబడాలనేకరికి ప్రధాని గిరిని బలపర్చాలి" అని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

జనసంఘ్ పరిపాలనలో పైనారిటీ వర్గాల హక్కులకు, పరిరక్షణ లభించాయనీ, అయితే సరిహద్దుల కావలి ప్రాంతంవల్ల శక్తిని మాత్రం కాపు పహరాంబడేమని ఆయన అన్నారు.

భారత సంస్కృతీపద్ధంగా దేశాన్ని శక్తి సంపన్నంగావించి అన్ని రంగాలలోను అభివృద్ధిని సాధించటం సామాన్య మానవునికి అవసరమైన విద్య, వైద్య, వసతి, ఆహార సమకూర్చాలి కల్గించటం తమ పార్టీ ఆశయాలని ఆయన చెప్పారు.

అంతకుముందు రైస్‌మిల్లర్స్ హాలు నుండి బహిరంగ స్థలానికి 5 వేలమంది తోటి ఊరేగింపు జరిగింది. బహిరంగ సభకు డాక్టర్ జి. వి. రంగారావు అధ్యక్షత వహించారు. సభలో 71 వేల రూపాయల నిధులను వాజ్‌పాయికి సమర్పించారు. వివిధ పంటల తరపున పూలహారాలు వేశారు.



అంతర్రాష్ట్ర రవాణా వాహనాల పర్మిట్ పథకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ఒకే రోజు పన్ను చెల్లించి ప్రాంతీయత పై రవాణా వాహనాలు దారిన్ అంత

అన్ని బ్యాంకులను జాతీయం చేయాలి

హైద్రాబాద్ నగర కమ్యూనిస్టు సమితి కార్యవర్గం తీర్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 15

కేంద్ర పభుత్వం వెంటనే అన్ని బ్యాంకులను జాతీయంచేసి, పభుత్వం ప్రవేశపెట్టిన విధానాన్ని అభివృద్ధి నిరోధక చర్యలు తల్కించుట చెయ్యవలసిందిగా హైదరాబాదు కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిన్న జరిగిన సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో తెలియజేసింది. గుత్త పెట్టుబడులను తగ్గించేందుకు దాంతో పభుత్వం మరికొన్ని దస్కీలు తీసుకోవాలనీ, లేకపోతే అభివృద్ధి నిరోధక చర్యలు పైచేయి తీసుకుంటారనీ తెలిపారు.

మార్కెట్టులో నానిరకం బియ్యం కిలో రు. 1.20 పైసలు అమ్మితే, మంచిరకం బియ్యం కిలో 1.30 పైసలు కొన్నారు అమ్ముతున్నారు. ధరలు లగ్గిపోయాయని చేసే ప్రచారం వాస్తవంకాదనీ, రేషనింగు నుండి బియ్యం ఉపసంహరణవల్ల పేద, మధ్యతరగతి పజలు ఎన్నో బాధలకు గురవుతారనీ, గత నెలలో ధరలు పాత్రవం గానే పెరిగిపోయాయనీ తెలిపారు.

జూనియర్ కళాశాలలో మాతృభాషను బోధనాలవారా పవేశపెట్టిన అంశాన్ని గుర్తిస్తూనే, తెలుగును పరిపాలనా వ్యవహారాలలో కూడా పవేశపెట్టాలనీ, అలా పవేశపెట్టకపోతే, జూనియర్ కళాశాలలో తెలుగును బోధన భాషగా పవేశపెట్టడంవల్ల పయోజనం వుండదనీ తెలిపింది.

జిల్లాలోని కళాశాలలో ఒకే గ్రూపును వెంచిన పాఠ్యాంశాలను 10 మంది విద్యార్థులు తీసుకుంటే ఆర్థిక బోధనాభారం తరగతులను పారంభించాలని విజ్ఞప్తిచేసింది. తెలంగాణా జిల్లాలోను, కర్నూలువంటి జిల్లాలోను ఉర్దూ మాతృభాషగా జిల్లాకు ఒక కళాశాల చొప్పున పారంభించాలనీ విజ్ఞప్తి చేసింది.

విజయవాడ ఇన్కమ్ వార్షిక సభ

లెనిన్ శతజయంతి సందర్భంగా సదస్సు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 15

భారత సోవియట్ సాంస్కృతిక సంఘం విజయవాడశాఖ ప్రత్యేక సదస్సు లెనిన్ శతజయంతి సందర్భంగా ఈనెల 18న విజయ ట్యూటోరియల్ కళాశాల ఆవరణలో జరిగింది. పట్టణ ఇన్కమ్ అధ్యక్షులు శ్రీ పొన్నం వీరరాఘవయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర సంఘ పధాన కార్యదర్శి శ్రీ కొల్లి రామకోటేశ్వరరావు సదస్సును పారంభిస్తూ రాష్ట్రంలోను దేశవ్యాపితంగాను ఇన్కమ్ గావిస్తున్న కార్యక్రమాలు వివరించారు.

విశాలాంధ్ర రాజకీయ వారపత్రిక సంపాదకులు శ్రీ గజ్జెల మల్లారెడ్డి పసంగిస్తూ పభువంశ మానవాళికి అద్భుతమైనదైన లెనిన్ జీవిత ఘట్టాలను వివరించి ఆయన సంపూర్ణ పురుషుడని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం

అనంతరం జరిగిన విజయవాడ ఇన్కమ్ కళాశాల వార్షిక సమావేశంలో శ్రీ [illegible] వీరరాఘవరావు (విజయ ట్యూటోరియల్ [illegible] వర్క్ వాల్)ను సంఘ నూతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. [illegible] అదం పధాన కార్యదర్శిగా [illegible] కోశాధికారిగా ఎన్నికైనారు. వీరుగాక 9 మంది [illegible] వ్యక్తులు, 5 మంది కార్యదర్శులు, 20 మంది కార్యవర్గ సభ్యులతో మారిన కార్యవర్గం ఎన్నుకోబడింది.

వార్షిక సభారంభంలో సుప్రసిద్ధ తత్వవేత్త పభువంశ శాంతి ఉద్యమ నాయకులు బెర్ట్రాండ్ రసెల్, పభ్యాత ఉర్దూ కవి, మక్దూం మొయినుద్దీన్, పముఖ విద్యావేత్త కవిత అజయ్యా వారకాల స్థిర్సిపాల్ శివరామన్ ఎస్ ఆర్. ఆర్. కళాశాల లెక్చరర్ కందర్ల ఆదంబాబు మృతికి సంతాపం పకటిస్తూ తీర్మానించారు.

పధాన కార్యదర్శి శ్రీ వేమూరి నాగేశ్వరరావు గత సంవత్సరం కార్యకలాపాలను గురించి వివరించారు. కోశాధికారి శ్రీ మహబూబ్ ఆదం జమా కర్చులను పట్టి సమర్పించారు.

మాస్ ట్యూబెక్టమీ క్యాంపు ప్రారంభం

రాజమండ్రిలో

రాజమండ్రి: ఫిబ్రవరి 15

"ఇటీవల ఇన్పుల పారంభించిన పభుత్వ హెడ్క్వార్టర్సు ఆసుపత్రిలో 'మాస్ ట్యూబెక్టమీ' క్యాంపును జిల్లా హెల్త్ ఆఫీసర్ శ్రీ సి. రాయుడు పారంభోత్సవం చేశారు. [illegible] సందర్భంలో జరిగిన సభకు శ్రీ [illegible] పభుత్వ శ్రీ వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

కుటుంబ నియంత్రణను గురించి డాక్టర్ కర్నల్ రావు, డా॥ ఎ. వి. నాగేశ్వరరావు, డా॥ దేశయ్య, డా॥ జి. సుబ్బారావు తదితరులు పసంగించారు.

హైదరాబాదుకు చెందిన నాటక సమితి వారు 'కొత్త సంవత్సరం - కొత్త క్యాలండరు' అను నాటకం పదర్శించారు.

శ్రీవాణీనికేతన్ (విజయవాడ) తృతీయ వార్షికోత్సవ సందర్భంలో కుమారి కళిక (13 వ తరగతి) "మనదేశం" అనే బుర్రకథ చెప్తున్న దృశ్యం

వాణీనికేతన్ 3 వ వార్షికోత్సవం

విజయవాడ ఫిబ్రవరి 12

మూడు సంవత్సరాలలో ఎంతో అభివృద్ధిని సాధించి విద్యార్థులకు దక్కని శిక్షణ గజపుపుమన్న వాణీనికేతన్ ఆదర్శ కృషిక జీవనం ఆ పాఠశాల తృతీయ వార్షికోత్సవ సందర్భంగా ఎత్తుపుడు కొనియాడారు.

సూర్యారావుపేటలో పాఠశాల ఆవరణలో జరిగిన సభకు ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీ వండిగారాధ్యుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆంధ్ర లయోలా కళాశాల తర్కశాస్త్ర విభాగం అధిపతి శ్రీ కె. జవనేశ్వరరావు పసంగిస్తూ ప్రస్తుతం విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి వివరించారు. వివిధ పోటీలలో విజేతలైన పాఠశాల విద్యార్థులు దురూరి సుమిత్రాదాస్ (వివేకానంద రయ్య ఉన్నతపాఠశాల [illegible]) బహుమతులను పంచారు. పాఠశాల పధానోపాధ్యాయిని శ్రీ టి. రంగనాథం పసంగిస్తూ ఈ మూడు సంవత్సరాలలో పాఠశాల సాధించిన అభివృద్ధిని వివరించారు. వాణీనికేతన్ వ్యవస్థాపకులు శ్రీ రామచంద్రరావు వందన సమర్పణ గావించారు. అనంతరం సాంస్కృతిక పదర్శనలు జరిగాయి.

ఒకే సంస్థద్వారా రైతులకు రుణాలు

కేంద్ర వ్యవసాయశాఖ యోచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

గ్రామీణ పాంతాల్లో రైతాంగానికి రుణాలు ఒకే రుణసంస్థ ద్వారా యివ్వాలని కేంద్ర ఆలోచిస్తోంది

పతి పంచాయతీ యూనియన్‌లోను ఇతర సంస్థలన్నిటి స్థానంలోను, భూమి అభివృద్ధి బ్యాంకును నెలకొల్పాలని ఒక సభ్యుడు చేసిన సూచనకు ఆహార మంత్రిత్వశాఖ సంప్రదింపులసంఘంలో శ్రీ జగ్‌జీవన్‌రాం అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం వివిధ రాష్ట్రాలలో ప్రత్యేక పథకాల పట్టాలు భిన్న భిన్న పద్ధతులలో వున్నాయనీ, అన్ని రాష్ట్రాలకు ఒకే విధమైన పట్టాన్ని సూచించవలసిందిగా ఆస్థాన రాష్ట్రాలకి చెందిన సభ్యులు విజ్ఞప్తి చేశారు.

వర్షాభావ పాంతాల్లో రైతాంగానికి యివ్వాల్సిన స్వల్ప కాలిక రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా మార్చవలసిందిగా తమిళనాడు చెంచిన కమలానాదన్ తెలిపారు

అన్ని స్వల్ప కాలిక రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా మారిస్తే ఆ విధంగా రుణాలకై రేటాయించిన డబ్బులా నిలిచిపోతుందనీ అందుచేత ఎంపిక పాతిపదికపై దరఖాస్తులను పరిశీలిస్తామని జగ్‌జీవన్‌రాం అన్నారు.

మధ్యపదేశ్‌లో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సహాయం చేయవలసిందిగా శ్రీ చౌహాన్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ వాడీ ఒకేంస్ (విజయవాడ) తృతీయ వార్షికోత్సవ సందర్భంలో కుమారి పి. లీలాదేవి (మెట్రిక్) భరతనాట్య భంగిమ

పాక్, చైనాల ప్రచారానికి ప్రతిఘటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

పాకిస్తాన్, చైనాలు జరుపుతున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని ఎదుర్కొనే తీరుపనికి భారత ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నది.

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సంప్రదింపుల కమిటీ సమావేశంలో మంత్రి శ్రీ సత్యనారాయణ్‌సిన్హా ఈ విషయం తెలిసినట్లు తెలియవచ్చింది.

తుర్క్‌మెన్ కళాకారుల ప్రదర్శనలు

మద్రాసులో

మద్రాసు, ఫిబ్రవరి 15

భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం మద్రాసు నగరశాఖ ఆధ్వర్యాన స్థానిక విల్లింగ్డన్ థియేటర్‌లో యీ నెల 7వ తేదీన, భారత-సోవియట్ సాంస్కృతిక పదర్శనలు ఏర్పాటు చేసుకున్నాయి. ముందుగా దాక్షిణ 'ఇస్కమ్' మహాసభ సందర్భంగా ఉమ్మడి నాడు ఇస్కమ్ శాఖ ఆహ్వానాన్ని పురస్కరించుకొని బయలుదేరి సత్యంలో కూడిన ఒక సాంస్కృతిక పతినిధివర్గం తుర్క్‌మేనియానుండి యిక్కడకు యీ నెల 2వ తేదీన వచ్చింది.

శ్రీయుతులు అమాన్ కుర్బనోవ్ మామి తెరిమన్ శ్రీమతి బైరాం నూరిమేనా, మాయా పాలిద్రిమేనా కలిసి లెనిన్‌పై పాడిన ఒక పాటతో పదర్శనలు ఆరంభమయ్యాయి. తర్వాత శ్రీమతి నూరిమేనాచే "లార్డ్ వేంగాప్లే" శ్రీ కుర్బనోవ్, శ్రీమతి నూరిమేనాలచే "గ్యారవ్ స్వారి" అనే నృత్యాలు పదర్శింపబడ్డాయి. ఇవి పేక్షకులను దాగా ఆకర్షించాయి. ఇవిగాక విడి విడిగా అనేక తుర్క్‌మెన్ జానపద నృత్యాలను పదర్శించి పేక్షకుల మన్నన పొందుకొన్నారు.

చివరిలో యిచ్చిన పదర్శన "మైత్రి" అనే నృత్యంలో నలుగురు కళాకారులు పాల్గొన్నారు. భారతీయులకు, భారత సంస్కృతి పట్ల తుర్క్‌మెన్ పజలకున్న గౌరవాభిమానాలకు సూచనగా శ్రీమతి నూరిమేనా దీర్ఘ భరతనాట్యాన్ని పోలిన నృత్యాన్ని, అభినయాన్ని పదర్శించింది.

ఉత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ కన్నదాసన్ తమిళనాడు ఇస్కమ్ కార్యదర్శి "నేటనాడ" విగ్రహాన్ని పతిష్ఠించి పారంభించారు. శ్రీ కన్నదాసన్ తన తుర్క్‌మేనియా పర్యటనానుభవాలను గురించి వివరించారు. చివర పతిష్ఠించిన శ్రీ అలంకోవ్ పన్నాటికి నమస్కారమిస్తూ భారత సోవియట్ మైత్రి పురాతనమైనదనీ, తమిళనాడు పర్యటన తమకు స్వస్థలంలో వున్నట్లే అనిపిస్తున్నదని అన్నారు. సోవియట్ పజలు గాంధీ, నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రిగారల స్మృతిని స్మరించినట్లుగానే భారత పజలు లెనిన్ శతజయంతి ఉత్సవాన్ని దాని జరుపుకోవలసినదిగా పార్టీని వ్యక్తపరిచారు. చివర తుర్క్‌మెనిస్తాన్ ఆదివాసీ దుస్తులను తమిళనాడు ఇస్కమ్‌కు బహూకరించారు.

ఒరిస్సా రాష్ట్ర రైతు మహాసభ పచారం

కటక్, ఫిబ్రవరి 15

అఖిలభారత కిసాన్ సభ ఒరిస్సారాష్ట్ర శాఖ నాయకత్వాన ఒరిస్సా రైతాంగం వ్యవసాయ కార్మికులు మేల్కొన్నారు.

మానసంస్కరణలను వ్యతిరేకిస్తూ, పూర్తి లిజ్, గుత్త పెట్టుబడిదారీ విధానాల పమాదాలను కాపాడేందుకు పాలకవర్గ స్వతంత్రపార్టీ అనుసరించే చర్యలను ఎదుర్కొనే దుకు కిసాన్ సభ ఒరిస్సాశాఖ నిర్ణయించుకుంది. ఒరిస్సా పభుత్వం ఇకముందు తెల్పిపెట్టే పథకాలను ఎదుర్కొనేందుకు రైతాంగాన్ని, వ్యవసాయ కార్మికులను చైతన్యవంతులను చేసి సంఘటితపరచాలని నిర్ణయించుకుంది.

ఈనెల 9 వ వారంలో బాండ్‌బలీవద్ద జరిగిన జిల్లా రైతు మహాసభను పురస్కరించుకుని, వివిధజిల్లాల్లో రైతులు, వ్యవసాయ కార్మికుల పదర్శనలు ఊరేగింపులు 10 రోజులపాటు జరపాలని కార్యక్రమం నిర్ణయించబడింది.

పై కార్యక్రమంమేరకు సుమారు 800 గ్రామాల్లో 30వేల మంది రైతాంగంతో కిసాన్ మహాసభ కార్యక్రమం పదారం చేయబడింది

ఆస్కా తాలూకా దేశం 32 గ్రామాలలో బహిరంగ సభలు జరిపింది. తహశీల్‌దారుకు మెమోరాండం యిచ్చారు. బరేళ్ళ్‌జిల్లా భద్రక్, బసుదేవపూర్, సోర్, అంబాపారాలలో బహిరంగ సభలు, కొన్ని వందల గ్రామాల్లో పదారం జరిగాయి.

పూరీజిల్లాలోను, ఖుర్దాలోను కూడా ఇహ్మోండమైన బహిరంగసభలు, పదర్శనలు జరిగాయి

గుడివాడ ఇన్కమ్ శాఖ సమావేశం

గుడివాడ, ఫిబ్రవరి 15

ఏప్రిల్ 22 వ తేదీన లెనిన్ శతవార్షికోత్సవం పెద్ద ఎత్తున జరపాలని గుడివాడ ఇన్కమ్ జనరల్‌బాడీ సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంలో ఒక కమిటీని ఏర్పరచి ఆటలు, వైజ్ఞానిక పదర్శనల్లో పోటీలనిర్వహించాలని, లెనిన్ జీవితంపై వక్తృత్వ పోటీలు జరపాలని నిర్ణయించడమైంది.

గుడివాడ ఇన్కమ్ శాఖ జనరల్‌బాడీ సమావేశం కమిటీ అధ్యక్షులు మోరియర్ ఆస్పత్రిలో జరిగిన సమావేశానికి డాక్టర్ టి. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

అధ్యుడను సాహిత్యవేత్త, ఇంతో సోషియల్ మైత్రికి కృషి చేసిన శ్రీ మక్దూం మోహియద్దీన్ మృతికి ఈ సభ సంతాపం పకటించింది.

గత సంవత్సరం ఇన్కమ్ కార్యకలాపాలపై కార్యదర్శి పవేశపెట్టిన రిపోర్టును ఆమోదించారు

డాక్టర్ టి. వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా, శ్రీ వి.రావు పధాన కార్యదర్శిగా, శ్రీ గోపాలా రాంబాబుగారు, శ్రీ వర్మతనేని రామారావు శ్రీ కొమ్మారెడ్డి రామారావు శ్రీ పట్టాం బాపురావు ఉపాధ్యక్షులుగా, శ్రీ సి. హెచ్‌రావు, శ్రీ టి. కె. మూర్తి, శ్రీ కాలాని నరసింహారావు కార్యదర్శులుగా, శ్రీ కె. వి వలపతిరావు, కోశాధికారిగా, మరొక 8 మంది సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నికైనది.

రేడియో

మంగళవారం ఫిబ్రవరి 17

శక 1891 ★ మాఘ - 28

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.00 వందేమాతరం, ఇతోదయం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని, ఆంజనేయ సుప్రభాతం; 6.40 ఆం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 పాలం పనులు; 7.00 తె. వా; 7.15 భక్తి సర్వస్వాత్మ - వయొలిన్; 7.45 సంగీత శకిణ - జానపదగీతాలు; 8.00 పాం. వా; 8.15 ఆం. వా; 8.30 ఎస్. పి. పి. జగన్నాథాచార్యులు; 9.00 సమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 పదితాలాజీ; 1.30 ఆం. వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన, లలిత సంగీతం; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసారసమాప్తి.

సాయంత్రం: 5.56 ప్రసార విశేషాలు, 6.00 ఆం. వా; 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్, కడపలుమాత్రమే); 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7.00 తె.వా; 7.15 పద్య పఠనం; 7.30 లలిత సంగీతం; 7.45 వార్తా వాహిని; 8.00 మీకు కోరిన పాటలు; 8.30 లయవిన్యాసం; 8.45 హిం. వా. (కడప - విశాఖపట్టణాలు మాత్రమే). 9.00 ఆం. వా; 9.15 సంకీర్ణ శబ్దచిత్రం; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన, ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సైకిళ్లు)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారమదు మాత్రమే

సా॥ 5.55 నుండి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సైకిళ్లు)

సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

217.4 మీ. (1380 కిలో సైకిళ్లు)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 ఆం. వా; 6.45 సుగం సంగీత; 7.00 మీకు నచ్చే; 7.30 ప్రసార సమాప్తి;

మధ్యాహ్నం: 2.00 శాస్త్రీయ సంగీత; 2.10 ఆ. వా; 2.20 శాస్త్రీయ సంగీత. (హిందీ); 2.30 శ్రీం కార్యక్రమం; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి 8.00 ప్రసంగం (హిందీ); 8.15 రేడియో న్యూస్‌రీల్; 8.25 వాద్య సంగీత; 8.45 హిం. వా. 9.00 చిత్రవధ; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 మీకు నచ్చే; 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సైకిళ్లు)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళ వర్ణన; 7.00 తె. వా; 7.15 సంగీతం; జపి; 7.30 వాద్యసంగీతం; 8.00పాం. వా. 8.15 ఆం. వా; 8.30 ప్రసార సమాప్తి

211.3. (1420 కిలో మీ సైకిళ్లు)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం; 1.30 ఆం. వా; 1.40 వాద్య గోష్ఠి; 1.05 తె. వా; 2.00 ప్రసార సమాప్తి

211.3 మీ. (1420 కిలోసైకిళ్లు)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 ఆం. వా; 6.05 మానిల రెయిడియో; 6.30 స్వీయ కవిత, విన్యాస విశ్వం; 7.00 తె. వా; 7.15 కమలా భావ్యం; 7.45 చిత్ర గానం; 8.15 రేడియో న్యూస్ రీల్; 8.25 ప్రాంతీయ సంగీతం; 8.45 పాం. వా; 9.00 ఆం. వా; 9.15 న్యూట్రలైట్; 9.30 పాశ్చాత్య సంగీతము; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన, ప్రసార సమాప్తి.

వ్యవసాయ రంగం

వ్యవసాయ పట్టభద్రులకు కొంగొత్త అవకాశాలు

వైద్య శాస్త్రంలో పట్టాపుచ్చుకోగానే ఆ వైద్యుడు రోగులకు చికిత్స చేయడానికి పూనుకుంటాడు. అట్లాగే తన శిక్షణ ముగిసిన వెంటనే సివిల్ ఇంజనీర్ తన విద్యాభ్యాస కార్యక్రమాల నారంభించ వచ్చును. అదే విధంగా వ్యవసాయ శాస్త్ర పట్టభద్రులూ, పట్ట శాస్త్ర పట్టభద్రులూ చేయవచ్చును. వీరు తమ తమ వృత్తులలో శిక్షణ పొందినవెంటనే, ఎక్కడో నెలకింద జీతం పట్టే ఉద్యోగం మిమిత్తం వెదుకుటూ పోకుండా తమంతట తాముగా చేయదగిన పనులెన్నో వున్నాయి.

అటు పభుత్వ రంగంలోను, ఇటు ప్రైవేటు రంగంలోను ఉద్యోగావకాశాలు వుంటున్నా అవి ఏదేనా పట్టభద్రులుయి ఉద్యోగాలు వెదుకుతున్నవారికి సరిపోవడం లేదు. ఇందు మూలంగా సాంకేతికంగా శిక్షణ పొందిన వాడు కూడా నిరుద్యోగ సమస్య నెదుర్కొంటున్నాడు. ఇది చాల శోచనీయమైన పరిస్థితి.

కాని కొంత పయత్నం, కొంత ఉత్సాహం వుంటే ఈ గడ్డు పరిస్థితి నెదుర్కొనవచ్చును కొద్దిపాటి ఉపజ్ఞతో, సాహసంతో సాంకేతిక విషయాలలో పట్టాలు పుచ్చుకొన్న వారు నూతన మార్గాలను త్రొక్కవచ్చును. అట్లాగాక నెలకింద ఉద్యోగాలకోసం దేవులాడకుండా ఉపాధులను కల్పించుకోవచ్చును.

వ్యవసాయ పట్టభద్రులకు గిరాకీ

వ్యవసాయ శాస్త్రంలోగాని, జంతు పోషణ శాస్త్రంలోగాని, మెకానికల్ ఇంజనీరింగ్‌లో గాని పట్టభద్రుడు లయినవారు మా మూలి ఉద్యోగాలకోసం కాచుకోకుండా తమ తమ విద్యలను ఆదరణలకి పెట్టవచ్చును. ఉదాహరణకు: వ్యవసాయ శాస్త్రంలో పట్టా పుచ్చుకున్నవాడికి వ్యవసాయ నిష్ణాంతులు, పట్టదారులు, విశేషాలు అట్టి పట్టా లేనివారికన్నా ఎక్కువ తెలిసి వుంటుంది. అతడికి ఆ విశేషజ్ఞానానికి ఈ నాడు ఎంతో గిరాకీ వున్నది

వ్యవసాయోత్పత్తిలో విప్లవం ఎర్పడిన నేడు వ్యవసాయం లాభకరవృత్తి అయింది వ్యవసాయపట్టభద్రులలో చాలమందికి కొద్దో గొప్పో భూమి వుంటుంది అట్టి వారు వ్యవసాయాన్ని చేబట్టి లాభం పొందవచ్చును. మార్గదర్శనలవల వచ్చును. యంత్ర పరికరాలు ఇన్నుడు ఇతోధికంగా లభిస్తున్న ఋణ సౌకర్యాల నాయంతో, కొని వాడవచ్చును. వీరిట్లా మేరి పద్ధతులు ననుసరించి లాగుచేయడం చూచి, విద్యాగంధంలేని రైతులుకూడా వీని ననుసరిస్తారు. ఈ విధంగా వీరు ఏ అధికారపూర్వకమైన పయత్నమూ పాలిందలేనంత పగతి సాధించగలుగుతారు.

స్వంత భూమిలేని వ్యవసాయ పట్టభద్రులూ డాక్టర్లవలె "ప్రైవేటు ప్రాక్టీసు" పెట్టుకోవచ్చును. ఇవుడే దేశమంతా వ్యాప్తి చెందిన ఆధిక దిగుబడి వంగడాల ధర్మమా అని ఇట్టి పాక్టీసుకు ఎంతో అవకాశం ఏర్పడింది వ్యవసాయం ద్వారా మంచి ఆదాయం లభిస్తున్నప్పుడు రైతులు తమ పొందే సలహాలకు సేవలకు డబ్బు ఇచ్చి పెట్టడానికి వెనుకాడరు. కనుక పత్యేక జ్ఞానం, నైపుణ్యం, శిక్షణ గల వారు జీవికోత్పత్తి దారులుగా వృత్తి చేపటవచ్చును లేదా నాను మొక్కుబడిగా సేవకూ చేయవచ్చును. లేదా సాంద్రవ్యవసాయం మీద, తత్సంబంధమైన విషయాలమీద సలహాదారుగా వుండవచ్చును. తోటలు వేయడం, సస్యరక్షణ, నీటిపారుదల మున్నగు అంశాలపై సలహాదారునిగా వుండవచ్చును.

ఇతర ఉపాధి సౌకర్యాలు

ఇంతేకాదు. విడి విడిగాగాని, కొందరు కలిసి సంయుక్తంగాగాని - ట్రాక్టర్లతో భూమిని దున్నించడం, బోరీ ఎత్తున కీటకనాశనులు చేపట్టడం, యంత్ర సాధనాల నాయంతో నూర్చిడి చేయించడం. సస్య రక్షణ దర్శనాలు తీసుకోవడం. పంపుసెట్లతో నీరు పారించడం వంటి కార్యాలకు పూనుకుని తగినంత దుస్తుముల వసూలు చేయవచ్చును. లేక ట్రాక్టర్లు, నీటికాలీ సాధనాలు దిస్టర్లు. మున్నగు వాటిని అద్దెకు రైతులకిచ్చే సంస్థలను నెలకొల్పి నడపవచ్చును.

వత్సరమే పనులు కావడానికి నేడు రైతులు యంత్ర పరికరాల నెక్కువగా వాడ నారంభిస్తున్నారు. కనుక వ్యవసాయ ఇంజనీర్లు, మెకానికల్ ఇంజనీర్లు చిన్నచిన్న వర్క్‌షాపులు నడపవచ్చును. వారు చిన్న చిన్న పరికరాలను యంత్ర భాగాలను, ఇంకా పని ముట్లను, ధాన్యపు నిల్వలకై గాదెలను తయారుచేసి అమ్మవచ్చును. యంత్రాల మరమ్మత్తులు చేయవచ్చును. రైతులకి యంత్ర పరికరాల విషయంలో కావలసిన సలహాలివ్వవచ్చును. ఈ విషయాలలో పభుత్వం కల్పించిన విస్తరణ సేవలు పొత్తిగావాలి. కనుక ప్రైవేటు వ్యక్తులకు దాగా అవకాశం వుంది.

విత్తబుద్ధితో, అత్యవిశ్వాసంతో పయత్నం జరుగవలసి వుంది. ఈ పయత్నంలో ఏ ఇతర క్రొత్త పయత్నంలో నయినా అంతే. వెనువెంటనే మిమిట్లు గొరిపి పలితాలు కనపడకపోవచ్చును. కాని దిగి ఉద్యోగపు చీకటులను తిరుగు మూర్ఖోపడం కన్న ఈ చిన్న పయత్న, దీనిని పెర్గించడం మేలు కదా! [ఎస్. ఐ. యు.]

పండ్ల తోటలు: పొప్పాయి

సాధారణంగా పొప్పాయి ఉష్ణమండల పాంతంలోగాగా వృద్ధిచెందుతుంది. అయినా యిది నివిధ శీతోష్ణ పరిస్థితులకు బాగా తట్టుకొన గలదు. ఒక్క హిమపాతమునకు మాత్రమే అది తట్టుకొనలేదు. అందుచేతనే దీనిని మనదేశపు ద్వీపకల్పపు పాంతంలోను, తూర్పు పాంతంలోను సరిగా నందించుకున్నారు.

నీరు నిలువవుండని ఏ నేలలోనైనా పొప్పాయి బాగా పండుతుంది. హనడ్యూ, వాషింగ్టన్ రాంపీ, కూర్గ్‌హనీ మొదలైన పొప్పాయి రకాలను లాభదాయకంగా పండించవచ్చును.

పొప్పాయి విత్తనాలను ఎత్తుఅయిన మళ్ళలోకాని, మన్నునింపిన పెట్టెలలోకాని నాటి, తరువాత ఈ మొక్కలను బాగాదున్ని ఎరువువేసిన నేలలో 2½ నుండి 3 మీటర్ల దూరంలో ½x½x½ మీటరు పరిమాణం వుండే గోతులలో నాటాలి. ఈ గోతులను బాగా ఎండబెట్టి నేలపై మన్నుతోను, రెండు మూడు తట్టలు పశువుల పెంటతోను నింపాలి. తరువాత పైన చెప్పినట్లు 5 సెం. మీ. ఎత్తు పెరిగిన పొప్పాయి మొక్కలను సాయంత్రం వేళకాని, మబ్బుగావుండే దినములలోగాని కాని మాడేసే మొక్కలు బొప్పాయి పైగోతులలో నాటాలి. సాధారణంగా ఒక్కొక్క గోతిలో మూడు లేక నాలుగు విత్తనాలను గాని మూడు మొక్కలను గాని నాటుతారు.

పొప్పాయి మొక్కలకు జాగ్రత్తగా నీరు పెట్టాలి. ఎక్కువగా నీరు పెట్టినట్లయితే మొక్క మొదలు భాగం కుళ్ళి పోయి, దుర్వాసనగా ఒక మొక్క తుడుచు కాని, రెండేసి మొక్కలు కాని ఒక తుడుచు తయారుచేయాలి. మొక్క మొదలు భాగం నీటిలో మునిగి పోకుండా మొదలు చుట్టూ మట్టిని ఏగదోయాలి. మధ్యరకపు నేలలో కిశాలంలో 8 నుండి 10 రోజుల కొక పర్యాయం, వేసవికాలంలో 5 నుండి 7 రోజుల కొక పర్యాయం నీరుపెట్టాలి. ఇసుకపైన నేలలో శీతాకాలంలో 10 నుండి 12 రోజులకొక పర్యాయం, వేసవికాలములో వారమునకొక పర్యాయం నీరు పెట్టాలి. వర్షకాలంలో కుదుళ్ళలో నీరు నిలువకుండా జాగ్రత్తపడాలి. బరువైన నేలలో నీరు పడియుటకు వీలుగా మురుగు కాలువలు ఏర్పాటుచేయాలి

ఎరువులు వేసే విధానం

పొప్పాయి మొక్కలకు ఎక్కువ ఎరువులు కావాలి. తరచుగా ఎరువులను వేయుటవలన మొక్కలు శీఘ్రంగా ఎదుగుతాయి. నత్రజని బాగేకు, ఎముకల పొడి, గానుగ పిండి నీటికి ఎంతో మంచిది. మొక్కలను నాటుటకు గోతులను తీసిన సమయంలో వేసిన రెండు మూడు తట్టల పశువుల పెంట మాత్రమే కాక మొక్కలు ఎదుగు సమయమందు రెండు మూడు ఎర్రాయాలు ఎరువు వేయవలసి వుంటుంది మొత్తం ఎరువులలో సగం కేంద్రీయపు పెరుగులైన కంపోస్టు ఎరువు, పశువుల పెంట చేసిన తర్వాత మిగిలిన సగం రసాయనిక ఎరువులైన అమోనియం సల్ఫేటు యూరియా చిన్నవిగా వుంటాయి. పిందెలు బాగా ఒత్తుగా వున్నప్పుడు కొన్ని పిందెలను తొలగించుట వలన తక్కినవి పెద్దవిగా తయారౌతాయి.

సాధారణంగా 12 నెలలకు బొప్పాయి పంట కోతకు వస్తుంది. ఒక్కొక్క చెట్టు నుండి 1½ కి. గ్రా॥ మొదటి 30 నుండి 40 పండ్లు కోతకు వస్తాయి కోసి, ముగ్గ పేసిన పండ్లకంటె చెట్టున ముగ్గిన పండ్లు ఎక్కువ రుచిగా వుంటాయి. పండ్లను కోయునప్పుడు క్రింద పడకుండా జాగ్రత్త పడాలి. ఈ విధంగా కోసిన పండ్లను ఉల్లిపొర రాగితంలో చుట్టి, పండ్లకు దెబ్బ తగలకుండా రంపపుపొట్టును కాని, ఎండుగడ్డిని కాని పేసి, బుట్టలలోకట్టి దూర పాంతాలకు పంపించుతారు.

సాధారణంగా బొప్పాయి మొక్కలు చీడపడు. తెగుళ్ళు అంతగా లేవు. కాని, ఇటీవల ఆకుమచ్చ తెగుడువలన పంటకు కొంతనష్టం కలుగుతూంది. ఈ తెగుళ్ళకు తట్టుకొనగలిగే సంకర బొప్పాయి రకాలను రూపొందించుటకు కృషి జరుగుతూంది. ఈ తెగుళ్ళు సోకిన మొక్కలను తొలగించుట వలన, క్రిమిసాశక పొడులను చల్లుట వలన, ఇతర ఎరువులతో సంబంధం లేకుండా బొప్పాయి మొక్కలను పెంచుట వలన ఈ తెగుళ్ళు వ్యాపించకుండా అరికట్టవచ్చును.

[ఐ. సి. ఎ. ఆర్.]

విశాలాంధ్ర

1970 ఫిబ్రవరి 16 సోమవారం

ఉన్నతాధికారుల అవినీతి

ప్రభుత్వ యంత్రాంగంలో కీలక స్థానాల్లో ఉండి, తమ అధికారాన్ని ఆసరాగా చేసుకొని అక్రమార్జనకు దిగడం నేడు విచ్చలవిడిగా-సాగిపోతోంది.

ప్రజలను దోపిడీచేసే వర్గాలు తమ దోపిడీలో ఇటువంటి ఉన్నతోద్యోగులను భాగస్వాములుగా జేసుకొని యథేచ్ఛగా తమ అక్రమ సంపదను ద్విగుణీకృతం చేసుకుంటున్నారు

ప్రజా ప్రతినిధులమని చెప్పుకొనే మంత్రులు ప్రభుత్వ యంత్రాంగంలో పెచ్చుపెరిగిపోతున్న ఇటువంటిఅవినీతిపరులను లంచగొండులను ఏరి పారవేయడానికి బదులు, తమ స్వార్థ ప్రయోజనాలకోసం వారినిపెంచి పోషిస్తున్నారు.అనేకసందర్భాల్లో ఈ అవినీతిలో వీరు కూడా భాగస్వాములవుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ శ్రీ ఎమ్. టి. రాజు తన అధికారాన్ని అనరాగ చేసుకొని ప్రభుత్వ ఆస్థులను, ప్రభుత్వ భూములను అనేకం కాజేసినట్లు తన బంధుమిత్రులకు కట్టబెట్టినట్లుశాసన సభ లోపల, వెలుపల కూడా తీవ్రారోపణలు జరిగాయి. గత శాసనసభ సమావేశంలో సోదాహరణంగా సభ్యులు ఇందుకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. స్పీకరుకు మెమోరాండం సమర్పించారు. విచారణకు ప్రాథమిక సాక్ష్యాధారం ఉందని స్పష్టమైంది. ఈ ఆరోపణలపై విచారణ జరుపవలసిందని స్పీకరు ప్రభుత్వాన్ని ఆదేశించారుకూడా. స్పీకరు ఆదేశంమేరకు ఏర్పరచిన విచారణ కమిటీ నివేదిక గురించి ప్రస్తుత శాసన సభ సమావేశంలో సభ్యులు అడిగారు: ఈ కమిటీ తన విచారణను ఇంకా కొనసాగించుతూనే ఉన్నదని స్పీకరు తెలిపారు,

ఈ విచారణ కమిటీకి అవసరమైన సమాచారం అందజేయడంలో ప్రభుత్వం, తగిన శ్రద్ధ చూపి ఉన్నట్లయితే ఈ విషయమై ఇంత జాప్యం అవసరంలేదు.

అంతేకాదు ఎవరిమీద అయితే తీవ్రారోపణలు వచ్చినాయో వారే ప్రధాన కార్యదర్శుగా కొనసాగుతుండగా ఈ విచారణ సక్రమంగా జరుగుతుందనడానికి ఆస్కారంలేదు.

నిందితుడు అధికార స్థానంలో ఉండగా ఆ నిందితునిక్రింది ఉద్యోగులు నిస్సంకోచంగా, ధైర్యంగా సాక్ష్యం ఎలా ఇవ్వగలుగుతారు? సాక్ష్యాధారాలు ఏ విధంగా లభించుతాయి. అందుచేత ప్రధాన కార్యదర్శి స్థానం నుండి శ్రీ ఎమ్. టి. రాజును వెంటనే తొలగించి, ఆయనపై వచ్చిన ఆరోపణలనువిచారించడం అవసరం.

ట్రేడ్ యూనియన్లపై చర్యకు బెదిరింపు

ఎ.పి.టి.యు.సి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌడ్ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 15

హెచ్. ఎం. టి వర్కర్స్ అండ్ స్టాఫ్ యూనియన్, ఆంధ్ర పేపర్‌మిల్లు వర్కర్స్ యూనియన్‌లు ఎ.ఐ.టి.యు.సి. అనుబంధ సంస్థ ప్రవర్తనా నిబంధనావళిని ఉల్లంఘించాయని దృష్టీకరించి నిమిత్తం జనవరి 28వతేదీన రాష్ట్ర ప్రభుత్వ కార్మికశాఖ అందజేసిన నోటీసులు అనుబంధ కమిటీ సమావేశ మైనందుకు ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్ నిన్న ఒక ప్రకటనలో నిరసన తెలియజేశారు.

కమిటీ చేసిన ఎన్నికల్లో పార్టీ నిర్ణయాన్ని డాక్టర్ గౌడ్ తీవ్రంగా ఖండిస్తూ డిప్యూటీ లేబర్ కమిషనరుకు ఒక లేఖ వ్రాశారు. జనవరి 28 వ తేదీన గుంటూరులో ఎ. ఐ. టి. యు. సి. మహాసభ జరిగినందున కమిటీలోని ఎ. సి. టి. యు. సి. ప్రతినిధి శ్రీ ఎం. వి. యన్. కవి ఆ సమావేశానికి హాజరుకాలేకపోయారని. అందుచేత నేనే కమిటీ సమావేశాన్ని వాయిదా వేయ్యాలని సలహా ఇచ్చాను. అయితే మెజారిటీ సభ్యులు నా సలహాను పాటించలేదు. ఆ సమావేశానికి హాజరుకాని సభ్యులు కూడా ఎన్నికలలో పాల్గొనడం నాకు తెలిసింది. ఎన్నికలు జరిపేందుకు తగిన కోర్మెల యంత్రాంగం లేని స్థితిలో. యూనియన్లపై పగ సాధింపు చర్యలు అనుకు జరిపేందు నిమిత్తం యీ కమిటీకి ప్రాణ ప్రతిష్ట చేసినట్లు తెలియుచున్నది. ఏకపక్షచర్య మాత్రమే తన్ను మరేదీ కాదని గౌడ్ విమర్శించారు.

బంగ్లా కాంగ్రెస్ మంత్రుల రాజీనామా! జ్యోతిబాసు వ్యాఖ్య

కలకత్తా ఫిబ్రవరి 15

ఫిబ్రవరి 20 లోగా తమ పార్టీలోని ముగ్గురు మంత్రులను ఐక్య సంఘటన మంత్రి వర్గం నుంచి ఉపసంహరించుకోవాలని చేసిన బంగ్లా కాంగ్రెసు విజ్ఞప్తిని ఐక్య సంఘటనను కాపాడుకొనేందుకు చేసిన యత్నమే అని ఉప ముఖ్యమంత్రి జ్యోతిబాసు నేడిక్కడ ఆరోపించారు.

ఆ మంత్రులు రాజీనామా ఇచ్చిన తర్వాత బంగ్లా కాంగ్రెస్ చేయబోయే తదుపరి చర్యలను గూర్చి ప్రశ్నించగా "నాకేలా తెలుసు? వారి మనసులో ఏ ఎత్తుగడలున్నాయో వారినే అడగండి" అని జ్యోతిబాసు సమాధానమిచ్చాడు.

బంగ్లా కాంగ్రెస్ మంత్రులనుంచి ఇప్పటికింకా తమకు రాజీనామాపత్రాలు అందలేదని ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నేడిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

బంగ్లా కాంగ్రెస్‌పార్టీ విజ్ఞప్తిని అనుసరించి, నీటిశక్తుల శాఖ మంత్రి సుశీల్‌ధారా, సమాజ వికాస శాఖ మంత్రి చారుమిహిర్ సర్కార్, అటవీ శాఖ మంత్రి బరోడాకిశోరన్ గారలు రాజీనామా ఇవ్వవలసి వుంది.

పనివారి దుస్తులకు రు.6 వేలు

తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం

తిరుపతి, ఫిబ్రవరి 15

నాల్గవ తరగతి సిబ్బందికి దుస్తులు కుట్టించుటకు 6 వేల రూపాయలను తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ ముంజూరు చేసింది

తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఇటీవల జరిగింది. సమావేశానికి శ్రీ గురవారెడ్డి అధ్యక్షత వహించారు

కానిస్టేబుళ్ళు, హెల్త్ ఆఫీసెంటు లయినా కౌన్సిల్ డ్రైవర్లకు పంజూరు చేస్తూ తీర్మానించారు.

ఆస్తిపన్ను చెల్లించని ఒకయింటి యజమానిపై పన్ను చెల్లించలేని కోర్టులో దావా వేసిన గుమస్తాపై కౌన్సిల్ చర్య తీసుకొన్నది. ఆ అధికారిని గుమస్తా నుండి వసూలు చేశారు.

పాఠకుల లేఖలు

విజయవాడ ట్రాఫిక్ నిబంధనలు ప్రజల సౌకర్యార్థమేనా?

మహాశయా!

విజయవాడలో రాకపోకల నిబంధనలు (ట్రాఫిక్ రూల్సు) అమలు జరిగాయి. బస్ స్టాండ్ నుండి కృష్ణాన్యారేజి వరకు ఒకే మార్గాన వెళ్ళాలని నిర్ణయించారు.

తిరువూరు, జగ్గయ్యపేట, గుంటూరు వెళ్ళేబస్సులు బస్టాండులో దయచేసి ఇందిరా కాల్వవంతెన దాటి గ్రాండ్‌ట్రంకు రోడ్డున కృష్ణాబడ్డివరకు ప్రయాణంచేసి, పాత ఏ రోడ్డు, డి. వర్క్స్ షాపు దగ్గర హైదరాబాద్ రోడ్డు ఎక్కాలని నిర్ణయించారు.

విజయవాడకువచ్చే బస్సులకూడా అలాగే రావాలని నిర్ణయించారు. దీనివలన విజయవాడకు విడమరనుండిరచే బస్సులు పాత ఏ. రోడ్డు డి. వర్క్సు షాపు దగ్గర ఆగుతాయి. ఇలా ఆగడంవలన పాత టౌనులోకి వెళ్ళే ప్రయాణీకులు యిబ్బందులు చెప్పనవసరం లేదు. పెద్దలుకూడ మార్కెట్టుకువెళ్ళే సామర్థ్యం పూర్తిగా కోల్పోతారు.

ఇదివరకే రిలరంగర ఆసుపంవలన మార్కెట్ సౌకర్యం పోయింది. ఈ మార్పువలన పాత టౌన్ సౌకర్యం పూర్తిగా పోతుంది. పైగా బస్సులకు కి పైనుండ ఛార్జి పెరిగింది.

ఇక విజయవాడ తూర్పున ఇందిరా, పిఆర్‌రోడ్లపై ప్రయాణం కూడా కృష్ణలంకలో గ్రాండ్‌ట్రంకురోడ్డు ఎక్కి ఒకే కంసెనీ కేంద్రంలో దిగవలసిరోడ్డుఎక్కాలనీ, అలాగే పిఆర్‌రోడ్డున ప్రయాణం చేయాలని ఆదేశించారు.

ఈ మార్పులు ట్రాఫిక్ నిబంధనల కమిటీ ఆలోచించి చేసినవేనా?

రోడ్లపై రద్దీ తగ్గించుటకు అనేక నిబంధనలు చేయవచ్చును. రోడ్లవెడ్డు కాలిబాట చేయవచ్చు. కొన్ని రోడ్లకు ఒక వైపు నడిచేటట్లు చేయవచ్చు. రోడ్ల పై వాహనం నిలవకుండా చేయవచ్చును. రోడ్లపై మరమ్మత్తుల కార్యక్రమానికి స్వస్తి చెప్పవచ్చు.

పై కార్యక్రమంతోపాటు రంగా విగ్రహంనుండి బోసు విగ్రహం వరకు బస్ స్టాపులు తీసివేసి బస్సులు ఆగకుండా వెళ్ళేటట్లు, వచ్చేటట్లుగా నిర్ణయించడం సరైనది.

అలాగే పిగిలిన రోడ్లపై స్టాండులను, కాలిబాటలను శుభ్రపరచడం ద్వారా కొంతవరకు రవాణా సౌకర్యం కలిగించవచ్చుగానీ, నేటి ఈ నిబంధనలవల్ల ప్రజల అసంతృప్తి పెరుగుతుంది.

కనుక ఇప్పటికైనా ప్రజాప్రయోజనాన్ని గుర్తించి ట్రాఫిక్ నిబంధనలను మార్చుటకు సత్వర చర్యలు తీసుకొనవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు
వెల్లంకి విశ్వేశ్వరరావు
మాజీ శాసన సభ్యుడు
విజయవాడ

ఒంగోలు జిల్లా విభజన: బాపట్ల తాలూకా ప్రజల యిబ్బందులు

మహాశయా!

ఒంగోలుజిల్లా విభజనవల్ల బాపట్లతాలూకా సంతరావూరు, వమ్మూరు, చీరాల విభజనం ఆ జిల్లాలో చేర్చబడ్డాయి. సంతరావూరు, చీరాల విభజన ప్రజలకు యిబ్బందిగానే వున్నాయి. దాని పర్యవసానాన్ని ప్రజలకు యిబ్బందులు యిచ్చి చాలా యిబ్బందికి పరిణమించింది.

విభజన ఏరియాకుండే గుంటూరు వెళ్ళటంకంటే, ఒంగోలు వెళ్ళటం అనేక యోజనంతో కూడుకొనివుంది.

రాను పోను రు 6 లు ఛార్జి అవుతుంది. పోయేందు కొకరోజు, వచ్చేందుకు ఒక రోజు సరిపోతుంది.

అందువల్ల విభజన పిమ్మట బాపట్ల తాలూకాలోనే వుండటం మంచిది. ఈ విషయమై ముఖ్యమంత్రి మరోసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

అలాగే కోర్టులు మార్చే విషయంలో కూడా ఉత్తర్వు లొచ్చినట్లు తెలుస్తున్నది. బాపట్ల తాలూకా అనేకమంది జూనియర్ లాయర్లు బిల్డింగ్ సొసైటీ అప్పులుతీసుకొని యిండ్లునిర్మించి తమను వర్తింపజేయ మని యిలో కూలం చెప్పబడుచున్నారు. వీరంతా బాపట్లనుండి యితర కోర్టులకు బదిలీ అయితే తమ పరిస్థితి ఏమిటామని ఆందోళన చెందుతున్నారు.

కనుక ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని బాపట్ల ఫ్యాక్షను మినహాయింపు లేకుండా బాపట్ల తాలూకాలోనేవుంచి గుంటూరు జిలాలోనేకలపాలని చీరాలను తాలూకాగుచేసి అప్పట మునసబ్‌కోర్టు యిరవు అనేసుకు పెట్టి చీరాల అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను.

ఇట్లు,
పెద్ద వెంకటసుబ్బారావు,
కార్యదర్శి
తాలూకా కమ్యూనిస్టుసమితి
బాపట్ల.

ఒంగోలు డివిజన్ నేషనల్ ఇడి. ఎంప్లాయీస్ యూనియన్

ఒంగోలు, ఫిబ్రవరి 15

ఒంగోలు డివిజన్ నేషనల్ ఇడి ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం కొత్తపేటలో ఈ నెల 8వ తేదీన శ్రీ ఎం. రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

ఆంధ్ర స్కూల్ అధ్యక్షుడు శ్రీ డి. రాముడు సమావేశానికి హాజరయ్యారు.

ప్రాంతీ యూనియన్‌లు ఏర్పాటుచేసి డివిజన్ యూనియన్‌కు అనుబంధంచేయాలని తీర్మానించారు.

యూనియన్ కార్యదర్శిగా శ్రీ కె. వెంకటసుబ్బారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. కె. ఫాదా కార్యదర్శిగా, శ్రీ పి. సత్యనారాయణ సంయుక్త కార్యదర్శిగా, శ్రీ ఎ. విన్న కోశాధికారిగా ఎన్నికయ్యారు.

తూర్పుగోదావరిజిల్లా వార్తలు

తీరగ్రామాలకు మంచినీటి పథకాలు

జిల్లా కలెక్టర్ హామీ

(విశాలాంధ్ర విలేకరి)

అంబాజీపేట, ఫిబ్రవరి 15

సముద్ర తీరగ్రామాలలో మంచినీటి సమస్య తక్షణమే పరిష్కరించవలసి వుందని అభిప్రాయ పడుతూ, తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ మాలకొండయ్య గ్రామీణ మంచినీటి సరఫరా పథకాన్ని త్వరిత పర్యవసాన జిల్లా ప్రణాళిక హామీ నిచ్చారు.

తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరం సమితికి చెందిన సముద్రతీర పెద్దగ్రామాలైన ధైరవపాలెం, గోగుల్లంక, గుడెల్ల దీవి, ఐదుమూతిపల్లి, మొల్లేటిమొగ, కొత్త పాలెం, పోర, పండి, పల్లం గ్రామాలను జిల్లాకలెక్టరు శ్రీ మాల కొండయ్య ఇటీవల సందర్శించారు. సమితిఅధ్యక్షుడు శ్రీ అగాశం సత్యానీ అనే చిట్టిబాబు శ్రీ ఎస్. మదన మోహన్ రెడ్డి (ఆర్. డి. వో.), శ్రీ వి. కృష్ణమూర్తి (జిల్లాపాలెస్టుఆఫీసర్) శ్రీ ఎం. శ్రీగోవర్ధన్ (ఫీషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్) ఎం. డి. ఇస్మాయిల్ డిప్యూటీతహసీల్దార్ శ్రీ కె. వి. రెడ్డి (ఇన్‌చార్జి బి. డి. వో) వర్యులను ఈ పర్యటనలో జిల్లా కలెక్టరు వెంటవున్నారు.

పైగ్రామాల్లో తుపాను సహాయక చర్యలను తనిఖీచేసి సముద్రతీరగ్రామాలలో దెబ్బతిన్న ఇండ్లకు రు 35 లు స్థానికి రు. 70 ల వంతున అందించవలసిందిగా అజ్జలు ఆరోపేశారు కలెక్టరు సమితి ప్రీతి లక్ష్మి మాలకొండయ్య గ్రామాలలో తుపాను బాధితులకు వస్త్రాలు పంచిపెట్టారు తుపాను బాధితులకుగాను ఇండోనేషియా రెడ్‌క్రాస్ వారు భారత రెడ్‌క్రాస్ ద్వారా అందజేసిన ఉన్ని దుప్పట్లు, మందులను శ్రీ మాలకొండయ్య పంచిపెట్టారు. ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి నుండి రు. 10 వంతున తుపాను బాధితులైన వృద్ధులు ఆస్థర పీడితులకు అందజేయ జరిగింది

తుపాను బాధితులకుగాను జిల్లాలు నుండాలు కాటడిగా రు. 5 లక్షల నిలువజేసిన దుప్పట్లలో లక్షరూపాలు నిలువగల దుప్పట్లు సముద్రతీర గ్రామాల వారికి అందజేయాలని అభిమతాన్ని కలెక్టరు వెలిబుచ్చారు.

అంబాజీపేట మార్కెటింగ్ కమిటీ ఎన్నికలు

తూర్పుగోదావరిజిల్లా మార్కెట్ కమిటీ స్థానే నూతనంగా ఏర్పడిన మూడు మార్కెట్ కమిటీలో ఒకటైన అంబాజీపేట మార్కెట్ కమిటీకి సింగరాయపాలెంగ్రామ సీరియలు శ్రీ వీరరాజు ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు.

తూర్పు గోదావరిజిల్లా మార్కెట్‌కమిటీ స్థానే నూతనంగా ఏర్పడిన మూడు మార్కెట్ కమిటీలో ఒకటైన అంబాజీపేట మార్కెట్ కమిటీ పాలకవర్గ ఎన్నికలు జరిగాయి జిల్లాలోని మిగతా రెండు మార్కెట్ కమిటీలు రాజమండ్రి, తుని లో ఏర్పాటు చేయబడ్డాయి మార్కెటింగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. నరసయ్యదాసు ఎన్నికను నిర్వహించారు కమిటీ ఛైర్మన్‌గా శ్రీ గుండ్రపాటి వీరరాజు, వైస్-ఛైర్మన్‌గా శ్రీ గంటి రామగోపాలం నాయుడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

స్థానిక పత్రికా విలేకరి ఎన్నికలలో పాల్గొన్నారు

ముమ్మిడివరం సమితి బడ్జెట్ ఆమోదం

తూర్పు గోదావరి జిల్లా ముమ్మిడివరం సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. సమితి అధ్యక్షుడు శ్రీ ఆకాశం సత్యానీ అనే చిట్టిబాబు సమావేశానికి అధ్యక్షత వహించారు. సమితి సభ్యులు 65 మందికి 42 మంది సమావేశానికి హాజరయారు.

1970-71 సంవత్సరానికి గాను రు. 40,65, 824 ల బడ్జెట్ అంచనాను సమావేశంలో ఆమోదించబడింది. సమితి ఇన్‌చార్జి బి. డి. వో శ్రీ కె. వి. రెడ్డి బడ్జెట్ ప్రతిపాదనలను సమావేశంలో ప్రతిపాదిస్తూ పాఠశాల భవన నిర్మాణాలకు రు. 80 వేలు; రోడ్లు మెటల్ చేయుటకు రు. 1 లక్ష; షెడ్యూలు కులాల సంక్షేమానికి రు. 2,60,194 లు, ప్రాథమిక పాఠశాలల నిర్వహణకు రు. 10,76 [illegible] లు కేటాయింపులను వివరించారు.

సమితి ప్రాంతంలో గత నవంబరులో సంభవించిన తుపాను వల్ల పంటనష్టం 80 నుండి 90 శాతం వరకు కొబ్బరి తోటలు నష్టపోయారనుచు 1969, 1980, 1981 వరకే లక్ష పూర్తి రెమిషన్ మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది. సమితి ప్రాంతంలోని వ్యవసాయ విస్తరణ కార్యకలాపాలను ప్రస్తుతమున్న ఇద్దరు వ్యవసాయ డిమాన్‌స్ట్రేటర్లు సరిపోనందున అనుసంధాన మూడవ వ్యవసాయ విస్తరణాధికారి పోస్టు మంజూరు చేయవలసిన ప్రయత్నాన్ని కోరుతూ తీర్మానించారు

సమావేశంలో శ్రీ సరిపల్లి సూరవరాజు అనే అబ్బులరాజు (కేశనకుర్రు సర్పంచ్), శ్రీ వాకపల్లి మీరయ్య (కోనాడ సర్పంచ్) గార్లు ప్రమాణ స్వీకారం చేశారు

తుపాను సహాయాలు

సహాయానికై రజకుల అభ్యర్థన

గత నవంబరులో సంభవించిన పెను తుపాను ఫలితంగా తమ వృత్తికి కలిగిన నష్టాన్ని పరిహరించుటకు ప్రభుత్వం వెంటనే కుటుంబానికి రు. 100 లు వంతున చిన్న దకనమాసుంచేసి ఆదుకొనవలసిందిగా రజకులు అభ్యర్థన చేస్తున్నారు గౌతమీ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శులు, రజకసంఘ కార్యకర్త శ్రీ మానే పల్లి పాండురంగారావు గత వినమ్రమైన గడచిన నవంబరు 11 వ తేదీన తూర్పుగోదావరి జిల్లాకలెక్టరుకు ఒక మెమోరాండాన్ని సమర్పించారు

భవన సహాయార్థం వాటర్ ప్రదర్శన

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేట తాలూకా ఎన్. జి. వో. సంఘ భవన నిర్మాణార్థమై కొత్తపేటలో శ్రీ రావి కొండలరావు చిత్రపట 'బట్టలు తప్పక బండి' ఇటీవల ప్రదర్శించబడింది. ఎన్. జి. వో. లు ఆయా పాత్రలను ధరించారు ఉత్తమ నటులుగా శ్రీ ఎస్.వి.వి. సత్యనారాయణ శ్రీనుమూర్తి స్వామి (డి. టి. వో. అమలాపురం) బేరజిత నటకం బహుమతులందుకున్నారు. శ్రీయులు ఆదినారాయణ, పోతురాజన్న, ఎ. వి. సుబ్బారావుగార్లకు కన్సోలేషన్ బహుమతులొచ్చాయి.

శ్రీ నిడదవోలు అచ్యుత రామయ్య మృతికి సంతాపం

ప్రముఖ బుర్ర కథకులు శ్రీ నిడదవోలు అచ్యుతరామయ్య మృతికి ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ రాష్ట్ర కళాకారుల సంఘం అధ్యక్షులు (రాజేంద్ర) సంతాప ప్రకటన చేశారు.

కరీంనగర్ జిల్లాలో మంచు తుపానుకు విపరీత నష్టం

మంత్రి ఒప్పుకోలు

హైదరాబాదు, ఫిబ్రవరి 15

కరీంనగర్ జిల్లాలో జనవరి 40 వ తేదీన సంభవించిన తీవ్రమైన మంచుతుపానుకు ఎంతో నష్టం సంభవించినట్లు శ్రీయుతులు రాయిలు, జిర్రా మల్లారెడ్డి 74వ నిబంధన మేరకు ప్రశ్నకు సమాధానాలు రీత్యా నానికి శాసనసభలో రివిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి తన సమ్మతిని తెలియజేశారు.

అనేక మేకలు గొర్రెలు చచ్చిపోయాయనీ, విస్తృతప్రాంతంలో పంటలు నాశనమైపోయాయనీ చెప్పారు.

గత కొద్దిమాసాల్లోను సంభవించిన అతిస్థాలలో యిది నాల్గవదనీ ఇందువల్ల ఎన్నగానం, పశువులు, ఇళ్ళు కూడా నాశనమయ్యాయనీ చెప్పారు.భూమి కన్నుదుడాలు పరిహారం వగైరా అన్ని వసూళ్ళను రాయిదా చేయవలసిందిగా జిల్లా కలెక్టరుకు ప్రభుత్వం లేఖనిచ్చినట్లు చెప్పారు.

స్థానిక అధికారులు ప్రజలకు సహాయం తీసేటట్లు చేశారనీ. రెవిన్యూ బోర్డు సభ్యుని ఆధ్వర్యంలో వర్యటించి, సంభవించిన నష్టాన్ని అంచనా వెయ్యవలసిందిగా ప్రభుత్వం కోరినట్లు చెప్పారు.

చిన్నాయిపలెంలో కమ్యూనిస్టుపార్టీ నిధి వసూళ్ళు

ఒడ్డేలు ఫిబ్రవరి 15

కడపజిల్లా బద్వేలు తాలూకా చిన్నాయిపల్లెలో ఫిబ్రవరి 8 వ తేదీ రాత్రి కమ్యూనిస్టు పార్టీ అధ్వర్యాన బహిరంగసభ జరిగింది. కమ్యూనిస్టుపార్టీ నిధికోసం విజ్ఞప్తి చేయగా అప్పటికప్పుడే రు. 40 వాగ్దానం లభించింది

బంజరు పోరాటం గురించి కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం గురించి బహిరంగసభలో శ్రీయుతులు, అబ్దుల్ ఖాదర్, తిరుపతిరెడ్డి, ఎం. వి. రెడ్డిరామయ్య ప్రసంగించారు.

9 వ తేదీ తెల్లవారు పార్టీ కార్యకర్తలు ప్రతిఇంటికి తిరిగి రు. 73 80 వాగ్దానాలు చేయించారు. అందులో 17 80 వసూలయింది

అంతేకాక గ్రామంలో పలువురు కమ్యూనిస్టుపార్టీలో చేరుటకు ముందుకు వచ్చారు.

కరీంనగర్ జిల్లాలో మంచు తుపానుకు విపరీత నష్టం

మంత్రి ఒప్పుకోలు

హైదరాబాదు, ఫిబ్రవరి 15

కరీంనగర్ జిల్లాలో జనవరి 40 వ తేదీన సంభవించిన తీవ్రమైన మంచుతుపానుకు ఎంతో నష్టం సంభవించినట్లు శ్రీయుతులు రాయిలు, జిర్రా మల్లారెడ్డి 74వ నిబంధన మేరకు ప్రశ్నకు సమాధానాలు రీత్యా నానికి శాసనసభలో రివిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి తన సమ్మతిని తెలియజేశారు.

అనేక మేకలు గొర్రెలు చచ్చిపోయాయనీ. విస్తృతప్రాంతంలో పంటలు నాశనమైపోయాయనీ చెప్పారు.

గత కొద్దిమాసాల్లోను సంభవించిన అతిస్థాలలో యిది నాల్గవదనీ బంధువల్ల ఎన్నగానం, పశువులు, ఇళ్ళు కూడా నాశనమయ్యాయనీ చెప్పారు.భూమి కన్నుదుడాలు పరిహారం వగైరా అన్ని వసూళ్ళను రాయిదా చేయవలసిందిగా జిల్లా కలెక్టరుకు ప్రభుత్వం లేఖనిచ్చినట్లు చెప్పారు.

స్థానిక అధికారులు ప్రజలకు సహాయం తీసేటట్లు చేశారనీ. రెవిన్యూ బోర్డు సభ్యుని ఆధ్వర్యంలో వర్యటించి, సంభవించిన నష్టాన్ని అంచనా వెయ్యవలసిందిగా ప్రభుత్వం కోరినట్లు చెప్పారు.

తన చేశారు.

కొత్తపేట వాలంతరగతి ఉద్యోగుల సంఘం

తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం ఈ నెల 2 న జరిగింది. జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ పి. గంగరాజు అధ్యక్షత వహించారు. సమావేశంలో 1970-72వ సంవత్సరానికి గాను శ్రీ కె. జోగన్న అధ్యక్షులుగా, శ్రీ కె. వెంకట్రావు ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎస్. కె. ఫాదా కార్యదర్శిగా, శ్రీ పి. సత్యనారాయణ సంయుక్త కార్యదర్శిగా, శ్రీ ఎ. విన్న కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పాసపలాకు సన్మానం

తూర్పు గోదావరిజిల్లా కొత్తపేట వర్తక సంఘం వారికి శ్రీ పాలి వీరభద్రయ్య దాసవారికు ఈ నెల 8 న సన్మానం చేసి ఇడియు లాకి బహుకరించబడినది

విరికే ఈ నెల 9 వ తేదీన శ్రీ డి. వీరభద్రం అధ్యక్షతన చేసుకుడిన మరియొక సన్మాన సంధర్భంగా ఎట్టువస్త్రాలు బహూకరించబడినవి ఈ కార్యక్రమానికి సమాధానం అధ్యక్షుడు, పట్టణ ప్రముఖులు హాజరైనారు.

ఎలమంచిలి తాలూకా వ్యవసాయ కార్మిక సదస్సు

యలమంచిలి, ఫిబ్రవరి 15

విశాఖ జిల్లా. యలమంచిలి తాలూకా వ్యవసాయ కార్మిక సదస్సు ఈ నెల 7 న ఎస్. రాయవరం గ్రామం శ్రీ పిట్ల చిన అప్పారావు అధ్యక్షతన జరిగింది.

సదస్సుకు సమారు 100 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘ నాయకులు శ్రీ టిపాకి నర్సయ్య, విశాఖ జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వెంగా వీరభద్రరావు వ్యవసాయ కార్మికసమస్యలు, తాలూకా పరిస్థితిపై మాట్లాడారు

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కన్వీనరుగా శ్రీ పిట్ల చిన అప్పారావులు మరో 15 మందితో ఆహ్వానకమిటీ ఏర్పాటు చేశారు.

తాలూకాలో 1000 వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం చేర్పించాలని, తాలూకా మహాసభ జనవరి ఇరవయ్యవ సమస్యపై తాలూకా వ్యాప్తిగా కార్యక్రమం తీసుకోవాలని నిర్ణయించారు.

గోపాలపురం సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పాటు

గోపాలపురం ఫిబ్రవరి 16

ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిస్టర్డు) అనుబంధ సంస్థ పశ్చిమ గోదావరిజిల్లా గోపాలపురం సమితిలో ఫెడరేషన్ ఏర్పాటు చేయబడింది.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ జి. మిడిక్. జిల్లా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణరావు ఏలూరు పట్టణ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ డి. వారాయణ మూర్తి పాల్గొన్నారు.

అధ్యక్షులుగా శ్రీ కె. నాగేశ్వరరావు. కార్యదర్శిగా శ్రీ సి. హెచ్. సుందరరావు. మరి కొందరు సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఇద్దరు ఉపాధ్యక్షులను, ఇద్దరు కార్యదర్శులను, 4 గురు కార్యవర్గ సభ్యులను కోఆప్ట్ చేయగలుటకు ఈ కమిటీకి అధికారమిస్తూ తీర్మానించారు.

డా॥ శ్రీరామ్మూర్తి మృతి

కొప్పూరు, ఫిబ్రవరి 15

కొప్పూరు తాలూకా హోమియోపతిక్ వైద్యులు, గ్రంథకర్త డా॥ కామవేదం శ్రీరామ్మూర్తి కొప్పూరులో తన స్వగృహంలో మృతిచెందారు.

బెల్లం వ్యాపారుల అక్రమ చర్యలు

అనంతపురంజిల్లా కమ్యూనిస్టుపార్టీ నిరసన

హిందూపురం, ఫిబ్రవరి 15

హిందూపురంలో బెల్లంమండీ వ్యాపారస్తుడు శ్రీ పుట్టాకృష్ణయ్య ఇద్దరు హమాలీల యెడల సాగిస్తున్న చట్టవిరుద్ధ చర్యలను నిరసిస్తూ అనంతపురం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

అనంతపురం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి 4 వ తేదీ హిందూపురంలో జరిగింది. సమావేశం కమ్యూనిస్టుపార్టీ నిధి వసూళ్ళ కార్యక్రమం గురించి కార్యక్రమం చేసుకున్నారు. శివాయి జమ్మాయిలను పేదలకు పట్టాలకు ఇప్పించే కార్యక్రమం కూడా రూపొందించారు.

బెల్లం మండీ వ్యాపారస్తుడు శ్రీ పుట్టా కృష్ణయ్య 1½ సంవత్సరంగా యిచ్చవలసిన వేతనాలు మొత్తం ఇద్దరు హమాలీలకు ఇచ్చనందుకు సమావేశం నిరసన తెలిపింది.

హమాలీలకు యిచ్చాల్సిన పైకంలోకూడా రు. 250 బదులు రు 28 మాత్రమే ఇచ్చి మోసం చేయడంకూడా సమావేశం ఖండించింది

ఈనెల 13 వ తారీఖు లోపు హమాలీలకు ఇచ్చాల్సిన పైకం ఇవ్వకపోతే పోరాట కార్యక్రమం చేపట్టుటకు నిర్ణయించబడింది.

బహిరంగసభ

5 వ తారీఖు రాత్రి బహిరంగసభ జరిగింది, వక్తలు శ్రీ ఎర్రన్న అధ్యక్షత వహించారు, సభలో శ్రీయుతులు వి. కె. ఆదినారాయణరెడ్డి బసవల్లు సదాశివన్, టి. టి. ఎరికస్వ

భూపేష్ హర్షం, మరోక్ ఆగ్రహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

తిరిగి 14 బ్యాంకులను జాతీయం చేస్తూ రాష్ట్రపతి నేడు జారీ చేసిన ఆర్డినెన్సుపట్ల కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా హర్షం ప్రకటించారు. నష్ట పరిహారం భారంగా వున్నదని అన్నారు.

విదేశీ బ్యాంకులతోసహా మిగతా బ్యాంకులను జాతీయం చేయాలని అన్నారు.

మధోక్

ఇది తొందరపాటు నిరంకుశ చర్య అని జనసంఘం నాయకు పార్లమెంటు సభ్యులు మధోక్ బొంబాయిలో అన్నారు.

సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి వుండవలసిందని అన్నారు.

బాబూభాయ్ చినాయ్

ఇలాంటి సాంఘిక, ఆర్థిక చర్యపై పార్లమెంటు సెలక్టు కమిటీ సమావేశమయితే బాగుండేది అని నిండికేట్ నాయకులు బాబూభాయ్ చినాయ్ వ్యాఖ్యానించారు.

ఏ.కె. గోపాలన్

త్వరగా ఆర్డినెన్స్ జారీ చేయడం మంచిదయినప్పటికీ, విదేశీ బ్యాంకులతో సహా మిగతా బ్యాంకులు జాతీయం చేస్తే మరింత బాగా వుండేదని మార్క్సిస్టు నాయకులు ఏ.కె. గోపాలన్ తిరువనంతపురంలో అన్నారు.

అసలు హక్కులకిచ్చు చేయడానికి రాజ్యాంగాన్ని సవరించాలని అన్నారు.

ఎ.ఐ.టి.యు.సి. లోనే చర్చలు

శ్రీ రామమూర్తి

శ్రీ డాంగే జవాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

ఎ. ఐ. టి. యు. సి కార్యకలాపాలపై పార్టీ స్థాయిలో చర్చలు జరపాలన్న మార్క్సిస్టు నాయకులు శ్రీ పి. రామమూర్తి ప్రతిపాదనను ఎ. ఐ. టి. యు. సి ప్రధాన కార్యదర్శి శ్రీ యస్.ఎ. డాంగే నేడు తిరస్కరించారు.

శ్రీ రామమూర్తి లేఖకు ఆయన జవాబు వ్రాస్తూ ఈ విషయం తెలియచేశారు.

అలాంటి విషయాలు ప్రత్యక్షంగా ఎ. ఐ. టి. యు. సి లోనే చర్చించాలని శ్రీ డాంగే సూచించాడు. ఈ విషయాలు ఉభయపార్టీలు చర్చించి పిల్లయింద వలసినవి గావని అన్నారు.

శ్రీ డాంగే తన సమాధానంలో యింకా యీ విషయం తెలియచేశారు:

ట్రేడ్ యూనియన్, పార్టీ మధ్య లేదా లేకుండాచేయడానికేమయినప్పటికీ, దానిని హడావిడి వార్టీ నిర్ణయానికి జవాబుదారీగా వుండలేదు. దీనిని అలా చేయడానికి పీ లేఖలో ప్రయత్నించారు.

డాంగే, జోషీలు పాట్నా పయనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

బీహార్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసే విషయమై భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ యస్. ఏ. డాంగే, యస్. యస్. పి. జోషీ అధ్యక్షులు శ్రీ యస్. యం. జోషీలు రేపు ఉదయం పాట్నా వెళుతున్నారు.

పి. టి. ఐ. విలేకరి యింకా ఇలా తెలియచేస్తున్నాడు:

శ్రీ డాంగే, శ్రీ జోషీ, పి. యస్. పి. పార్లమెంటరీ బోర్డు అధ్యక్షులు శ్రీ హెచ్. పి. కానర్‌లు ఈ రోజు బీహార్ సమస్యపై గూర్చి చర్చించారు. యస్. యస్. పి. లేకుండా ఏర్పరచబడ్డ బీహార్ ప్రభుత్వం ఎక్కువ రోజులు నిలవలేదని వారు అభిప్రాయ పడినట్లు తెలుస్తున్నది.

యస్. యస్. పి. పి. యస్. పి. లోక్‌తాంత్రిక్ కాంగ్రెస్, బి. కె. డి. లు కలసి బోషిష్టు సంఘటనగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పరచాలని శ్రీ జోషీ, శ్రీ కానర్‌లు అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది. ఈ ప్రభుత్వం కాంగ్రెస్, ఇతరుల మద్దతు తీసుకోవాలని వారు అభిప్రాయపడ్డారు.

బోషిష్టు సంఘటనలో యస్. యస్. పి. పి. యస్. పి. లు పుండటంవల్ల రెండువార్టీల ఐక్యతకు మరింత అవకాశం ఏర్పడగలదని యీ నాయకులు భావించినట్లు తెలుస్తున్నది.

నూతన యస్. వి. డి.

కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీ, పి.యస్.పి, జార్ఖండ్‌పార్టీ, బి. కె. డి. బోషిక్‌పక్షాలు కలసి నూతన సంయుక్త వివాయక్‌పక్షం ఏర్పాటుచేయట్లు తెలుస్తున్నది.

నూతన యస్. వి. డి. విషయంపై పి. యస్. పి. నాయకులు శ్రీ కామత్ బీహార్ గవర్నరు శ్రీ విశ్వనాథంతోనుండి ఒక తంతి అందాడు.

కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్‌లతో పొత్తు కలుపుకోవడం పి. యస్. పి. అంగీకరించలేదని, వెలువలి సంతే నూతన యస్. వి. డి. కి మద్దతు యివ్వగలదని అ తంతిలో పేర్కొనబడింది. నూతన ప్రభుత్వంలో పి. యస్. పి. పాల్గొనగలదని శ్రీ దరోగరాయ్ గవర్నర్‌కు తెలిపితే తప్పకోవ పట్టింపులం కాగలదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ దరోగరాయ్‌కి మద్దతు యివ్వటానికి తమ పార్టీ అంగీకరించిందనీ, అయితే ప్రభుత్వంలో మాత్రం పాల్గొనదని ఆయన స్పష్టం చేశారు.

ఇదే వివరాలను పేర్కొంటూ యస్. యస్. పి. అధ్యక్షుడు శ్రీ కర్పూరి ఠాకూర్ గవర్నరుకు తంతి ద్వారా తెలియజేశారు.

తంతపురం జిల్లా రామగిరి బంగారు గనుల త్రవ్వకం

కేంద్రంతో సంప్రదింపులు

అనంతపురం, ఫిబ్రవరి 15

ఆంధ్రప్రదేశ్, అనంతపురం జిల్లాలోని రామగిరి బంగారు గనులను త్రవ్వే విషయమై మైసూరు రాష్ట్రానికి చెందిన హట్టి బంగారు గనుల యజమానులు కేంద్రంతో చర్చలు జరిపారని తెలుస్తున్నది.

అనంతపురం, రామగిరి బంగారు గనులను చేపట్టడానికి లోడ మైసూర్ కోలార్‌గోల్డు వారు తమ అయిష్టతను వ్యక్తం చేశారని గనులు, ఖనిజాలశాఖ సహాయ మంత్రి శ్రీ జగన్నాథరావు ఈ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించిన సందర్భంలో వెల్లడించారు.

అనంతపురంజిల్లా ధర్మవరం నగరానికి 37 కిలోమీటర్ల దూరంలో రామగిరి బంగారు గనులు ఉన్నాయి. ఇవి 14 కిలోమీటర్ల దూరం వ్యాపించి వున్నాయి.

1957-59 లో భారత్ బూగర్భశాస్త్ర పరిశోధనశాఖ ఈ ప్రాంతంలో పరిశోధనలు చేసింది. తర్వాత 1961 లో భారత్ గనుల శాఖ త్రవ్వకం ఆరంభించింది.

అయితే జాన్‌పెలర్ అండ్ సన్స్ లిమిటెడ్ అనే ఒక ప్రైవేట్ కంపెనీ 1909 ప్రాంతంలోనే ఇక్కడ త్రవ్వకాల పని ప్రారంభించింది.

రామగిరి బంగారుగనుల మధ్య ప్రాంతమైన ఓంగోలు తాలూకా. ఎన్నడూ గనుల త్రవ్వకాల పని ఇప్పుడు రెండు పద్ధతులలో చేపడుతున్నది. రెండవ పద్ధతిలో త్రవ్వకాలు చాలాచురుగ్గా జరుగుతున్నాయి.

ఈ గనులను ఇంకా విస్తృతం చేయడానికి ఆర్థిక ప్రమోజనాల దృష్ట్యా అవసరమా కాదా అని ప్రస్తుతం యోచిస్తున్నారు.

ఈ గనులనే కాక, ప్రక్క ప్రాంతంలో మరిన్ని గనులను అన్వేషించడానికి అవకాశాలున్నాయి. ఈ ప్రాంతంలో కూడా టూమిలో తగినంత బంగారుఖనిజం లభిస్తుందని దానికి అవకాశాలున్నట్లు తోస్తున్నది.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ మద్రాసు రాక

మద్రాసు, ఫిబ్రవరి 15

కాంగ్రెస్‌అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేటి ఉదయం విమానంలో బెంగుళూరునుండి ఇక్కడికి వచ్చారు. ఆయన పట్టణంలో రెండురోజులపాటు వుంటారు.

విమానాశ్రయంలో శ్రీ జగజీవన్‌రామ్‌కు తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఆర్.వి. స్వామినాథన్, రాష్ట్రీయార్థిక మంత్రి శ్రీ కె. ఎ. మతియలగన్ స్వాగతం చెప్పారు. విమానాశ్రయానికి వచ్చిన వారిలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం, పార్టీ కార్యదర్శులు శ్రీయుతులు జి. మూపనార్, కె. టి. కోశలరాం పున్నారు.

వివిధ ట్రేడ్ యూనియన్‌లకు చెందిన దాదాపు 300 మంది కార్మికులు శ్రీ జగజీవన్‌రామ్‌కు స్వాగతం చెప్పేందుకు విమానాశ్రయానికి వచ్చారు.

డాక్టర్లు లేని 400 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

జైపూర్, ఫిబ్రవరి 15

భారతదేశంలోని 400 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు లేరని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. కె. షా విన్న ఇక్కడ పేర్కొన్నారు.

శ్రీ హన్ సింగ్ వైద్య కళాశాల స్వాతంత్ర్యోత్సవంలో ప్రసంగిస్తూ, 4వేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేవలం కేంద్రాలలో ఒక్కొక్క డాక్టరు మాత్రమే వున్నారని, ఒక్కొక్క కేంద్రంలో కనీసం ఇద్దరు డాక్టర్లు వుండాలని ఆయన తెలియజేశారు.

పట్టభద్రులైన వైద్య విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి అక్కడి ప్రజలకు ఆరోగ్య సదుపాయాలు కలుగజేయాలని విజ్ఞప్తి చేశారు.

పట్టణాల్లో భూముల ఆక్రమణ

జ్యోతిబాసు వ్యతిరేకత

కలకత్తా, ఫిబ్రవరి 14

పట్టణ ప్రాంతాలలోని భూములను బలప్రయోగంచేసి ఆక్రమించుకునే పద్ధతిని పమ్మతిందబోమని పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్య మంత్రి శ్రీ జ్యోతిబాసు నేడిక్కడ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ అన్నారు.

24 పరగణాలజిల్లాలోని గరియాప్రాంతంలో ఆక్రమించబడిన భూములలో పాకలు నిర్మించే విషయంగూర్చి ప్రశ్నించగా, ఆ విషయం నిజమే అయితే, పోలీసులతో ఆ పాకలను పీకి వేయించడం జరుగుతుందని ఆయన సమాధాన మిచ్చారు.

సుశీల్ ధారకు జ్యోతిబాసు లేఖ

ఆక్సిజన్ పరిశ్రమలపై తమిళ చేసేందుకు ఢిల్లీ సేల్ గుప్తాను కంట్రోలర్ నియమించి పరిశ్రమల శాఖ మంత్రి సుశీల్‌ధారా ఒక 'ఇంతకోణాన్ని' సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని జ్యోతిబాసు ఆరోపించారు.

సుశీల్‌ధారా ఇచ్చిన లేఖకు ప్రత్యుత్తరమిస్తూ, ఆక్సిజన్ పరిశ్రమపై సుశీల్ ధారా చేసిన సేరాకోవణ గూర్చి తర్కించే అధికారం తనకు కలదని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

ఏ కొలిక్కి రాని బీహార్ పరిణామాలు

గవర్నరుకు ఉభయ పక్షాలచే జాబితాల సమర్పణ

పాట్నా, ఫిబ్రవరి 15

బీహార్‌లో ప్రభుత్వం ఏర్పరచడానికి శ్రీ దరోగరాయ్, యస్. వి. డి. నూతన అధ్యక్షులు శ్రీ ఉపేంద్రనాథ్‌వర్మ పోటీ పడుతున్నారు.

శ్రీ దరోగ్‌రాయ్ 175 మంది శాసనసభ్యులు గల జాబితాను గవర్నరుకు సమర్పించారు. 85 అంగీకార కార్యక్రమాన్ని రూపొందించినపిదప ఈ జాబితాను గవర్నరుకు ఆయన సమర్పించారు. కాంగ్రెసు, ప్రజా సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, అఖిలభారత ఫారవర్డ్ బ్లాక్ పార్టీ, జార్ఖండ్, బి. కె. డి. బోషిక్‌పక్షాలు శ్రీ దరోగరాయ్‌కి మద్దతు ప్రకటించాయి.

సంయుక్త వివాయక్‌పక్షానికి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీ ఉపేంద్రనాథ్‌వర్మ గవర్నరును కలుసుకుని యస్. వి. డి. తరపున 175 మంది సభ్యుల జాబితాను సమర్పించారు. నిండికేట్ స్వతంత్ర, జనసంఘ్ యస్. యస్. పి. లు ఈ యస్. వి. డి. లో వున్నాయి. ఒకవేళ సంయుక్త వివాయక్‌పక్షం అధికారంలోకి వస్తే తమకు మంత్రి పదవులు యివ్వవలసిందని శ్రీ వర్మను గవర్నరు కోరినట్లు తెలుస్తున్నది.

శ్రీ కర్పూరీఠాకూర్ ఈ రోజు కూడా గవర్నరును కలుసుకున్నారు. సోషలిస్టు ప్రభుత్వాన్ని ఏర్పరచబడు తమకు వారం రోజుల వ్యవధి యివ్వవలసిందని ఆయన తిరిగి కోరారు.

శ్రీ దరోగరాయ్, శ్రీ వర్మలు సమర్పించిన జాబితాలలో కనీసం 14 మంది సభ్యులు వేర్వేరుగా వున్నారని గవర్నరుకు చెప్పారు.

శ్రీ కర్పూరీఠాకూర్ తమ పార్టీ అధ్యక్షులు శ్రీ జగజీవన్‌రామ్ నేడు యిక్కడ అన్నారు.

ఈ రాష్ట్రంలో చిత్రదుర్గ, షిమోగాల్లో పర్యటించిన అనంతరం తన్ప్రకటన చేశారు.

ఈ జిల్లాలలోని ప్రజలు అధికార కాంగ్రెస్‌పట్ల చాలా అసక్తి కనబరచారని ఆయన అన్నారు.

నిండికేట్ కంచుకోట అయిన చిత్రదుర్గలో జగజీవన్‌రామ్ సభకు అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున హాజరైనారని యు.ఎన్.ఐ. ప్రతినిధి కథనం.

సుగతన్ మృతి

తిరువనంతపురం, ఫిబ్రవరి 14

ప్రముఖ ట్రేడ్‌యూనియన్ నాయకులు, కమ్యూనిస్టు మాజీ శాసన సభ్యులు శ్రీ ఎస్. సుగతన్ నేడిక్కడ మరణించారు.

స్థానిక వైద్య కళాశాలలో ఆయన మరణించారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు.

వరంగల్ బ్యాంక్ ఉద్యోగుల సమ్మె

వరంగల్, ఫిబ్రవరి 14

బ్యాంకుల జాతీయకరణపై ఇన్వెస్టిగేషన్ యివ్వడం తీర్పుకు వ్యతిరేకంగా, వరంగల్‌లోని అన్ని బ్యాంకుల ఉద్యోగులు నిన్న రెండుగంటలపాటు సమ్మె చేశారు.

అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల అసోసియేషన్ పిలుపు మేరకు సమ్మె ఉదయం 10-30 గంటలకు ప్రారంభమయి మధ్యాహ్నం 12-30 గంటలకు ముగిసింది.

స్టేట్ బ్యాంక్, ఆంధ్ర బ్యాంక్, కెనరా బ్యాంక్, సిండికేట్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ తదితర బ్యాంక్ ఉద్యోగులు తమ తమ బ్యాంక్‌ల ముందు ప్రదర్శన చేశారు.

బ్యాంకుల జాతీయకరణను బలపరిచే కేంద్ర ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు తీర్చవలెనని, మొత్తం బ్యాంక్ పరిశ్రమను జాతీయంచేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. స్టేట్‌బ్యాంక్, ఆంధ్ర బ్యాంక్ ఉద్యోగులు నినాదాలు చేయకుండా స్టేషన్ రోడ్‌వద్ద వున్న సెంట్రల్‌బ్యాంక్ వద్దకు వెళ్ళారు.

ఉద్యోగులు తమ కోర్కెలను వివరిస్తూ గోడలపై పోస్టర్లను అంటించారు.

రొడీషియా రాజ్యాంగంరద్దుకై బ్రిటన్‌కు ఐ. రా. స. విజ్ఞప్తి

ఐ. రా. స., ఫిబ్రవరి 14

అతి ప్రమాదభరితమైనదీ, జాతివివక్షతతో కూడుకున్నటువంటిదైన "1969 సంవత్సరపు రొడీషియా రాజ్యాంగాన్ని రద్దుచేయాలని బ్రిటన్‌కు ఐ. రా. స. సాంఘిక విభాగం నేడు విజ్ఞప్తి చేసింది.

ఐ. రా. స మానవ హక్కుల కమిషన్ సమర్పించిన నివేదికలో ఈ అంశంవుంది.

దక్షిణాఫ్రికా అంతటా మానవ హక్కులు మృగ్యమయ్యాయనీ, ఆఫ్రికాలోని ఇతర కాలనీలో పెట్టడానికి అటువంటి రాజకీయ కార్యాలు అమలులోవున్నాయని కమిషన్ పేర్కొన్నది.

మానవ హక్కుల కమిషన్‌లో భారత్, యుగోస్లావియా, నైజీరియా, ఆస్ట్రియా పెరూ, టాంజానియా దేశాలు వున్నాయి.

పట్టణాల్లో భూముల ఆక్రమణ

జ్యోతిబాసు వ్యతిరేకత

కలకత్తా, ఫిబ్రవరి 14

పట్టణ ప్రాంతాలలోని భూములను బలప్రయోగంచేసి ఆక్రమించుకునే పద్ధతిని పమ్మతిందబోమని పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్య మంత్రి శ్రీ జ్యోతిబాసు నేడిక్కడ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ అన్నారు.

24 పరగణాలజిల్లాలోని గరియాప్రాంతంలో ఆక్రమించబడిన భూములలో పాకలు నిర్మించే విషయంగూర్చి ప్రశ్నించగా, ఆ విషయం నిజమే అయితే, పోలీసులతో ఆ పాకలను పీకి వేయించడం జరుగుతుందని ఆయన సమాధాన మిచ్చారు.

సుశీల్ ధారకు జ్యోతిబాసు లేఖ

ఆక్సిజన్ పరిశ్రమలపై తమిళ చేసేందుకు ఢిల్లీ సేల్ గుప్తాను కంట్రోలర్ నియమించి పరిశ్రమల శాఖ మంత్రి సుశీల్‌ధారా ఒక 'ఇంతకోణాన్ని' సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని జ్యోతిబాసు ఆరోపించారు.

సుశీల్‌ధారా ఇచ్చిన లేఖకు ప్రత్యుత్తరమిస్తూ, ఆక్సిజన్ పరిశ్రమపై సుశీల్ ధారా చేసిన సేరాకోవణ గూర్చి తర్కించే అధికారం తనకు కలదని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

మార్చి 10 న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె

శ్రీ శ్రీరాములు ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 16

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు తమ 12 అంశాల కోర్కెల సాధనకై మార్చి 10 వ తేదీన ఒక్కరోజు సమ్మె చేస్తారని రాష్ట్ర యస్. జి. ఓల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు నేడిక్కడ ప్రకటించారు.

ఒరిస్సా, బీహార్, కేరళ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వ ఉద్యోగులు తమ స్థానిక కోర్కెల సాధనకు మార్చి 10 న సమ్మె చేస్తారని కూడా ఆయన తెలియజేశారు.

గవర్నర్‌తో ఎస్.వి.డి. నాయకుని చర్చలు

పాట్నా, ఫిబ్రవరి 15

ఐదు పార్టీల సంయుక్త వివాయక్ ఫ్రంట్ అధ్యక్షులు శ్రీ ఉపేంద్రనాథ్ వర్మ నేడు రాష్ట్ర గవర్నర్ శ్రీ కనుంగోను కలుసుకుని, తనకు సభలో తనకు మెజారిటీ వుంటుందని తెలియజేశారు.

తనకు బలపరిచే 175 మంది సభ్యుల జాబితాను విన్న గవర్నరుకు సమర్పించిన శ్రీ వర్మ నిండికేట్లు కాంగ్రెసుకు చెందిన 42 మంది సభ్యుల సంతకాలను యీ రోజు గవర్నరుకు అందచేశారు. దానితోపాటు మరో 14 మంది ఇండిపెండెంట్ సభ్యుల సంతకాలను కూడ శ్రీ వర్మ గవర్నరుకు అందచేశారు.

ఐదు పార్టీల సంయుక్త వివాయక్‌పక్షంలో యస్. యస్. పి. నిండికేట్లు, జనసంఘ్, స్వతంత్ర, జనతాపార్టీలు వున్నాయి.

లోక్ తాంత్రిక్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

బోషిష్టు కార్యక్రమం కలిగిన అన్ని దయకర పార్టీలు వున్న ఆరు పార్టీల సంఘటనను బలపరచ వలసిందిగా లోక్ తాంత్రిక్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్ గఫూర్ తమ పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ఆరు పార్టీల సంఘటనకు కాంగ్రెసు నాయకుడు శ్రీ దరోగ్‌ప్రసాద్‌రాయ్ నాయకత్వం వహిస్తున్నారు.

మహేశ్వర్, అయ్యూబు కమిషన్‌ల దర్యాప్తులో దోషులని అరోపించబడిన వారిపై తర్వాతకొన్నిటిని తమకార్యక్రమంలో చేర్చినట్లయితే శ్రీ రాయ్ ప్రభుత్వాన్ని బలపరచాలని లోక్ తాంత్రిక్ కాంగ్రెసు కార్యవర్గం గత శుక్రవారం సమావేశమై నిర్ణయించింది.

ఆరు పార్టీల సంఘటన ఆమోదించిన కార్యక్రమం లోక్‌తాంత్రిక్ కాంగ్రెస్ డిమాండ్‌ను పూర్తిగా బలపరుస్తున్నందువలన, యిప్పుడు లోక్‌తాంత్రిక్ కాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటాన్ని ఎందుకు బలపరచరాదని శ్రీ గఫూర్ ప్రశ్నించారు.

సోవియట్ వైమానిక దళ అధిపతి న్యూఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

సోవియట్ యూనియన్ వైమానికదళ అధిపతి ఎయిర్‌మార్షల్ పి. యస్. కొటాకోవ్ నేడిక్కడికి వచ్చారు. భారత వైమానికదళ అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ పి. సి. లాల్ ఆహ్వానంపై ఆయన యిక్కడికి వచ్చారు.

విమానాశ్రయంలో ఎయిర్‌మార్షల్‌కొటాకోవ్‌కు ఎయిర్‌చీఫ్ మార్షల్ పి. సి. లాల్, సోవియట్ రాయబార యస్. యస్. పెగోవ్, భారత సోవియట్ రాయబార కార్యాలయ ఉద్యోగులు స్వాగతం చెప్పారు.

అసుపత్రికి ముగ్గురు మార్క్సిస్టుల తరలింపు

కేరళలో

తిరువనంతపురం, ఫిబ్రవరి 15

రాష్ట్ర సచివాలయముందు నిరాహారదీక్ష చేస్తున్న మార్క్సిస్టులలో శ్రీయుతులు టి. కె. రామకృష్ణన్, ఇ. ఎం. జార్జి, వి. వి. దక్షిణ మూర్తిల పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా వుండడంతో వారిని ఇక్కడి వైద్యకళాశాల ఆసుపత్రికి తరలించారు.

పోలీసులు వీరిని ఆసుపత్రికి తరలిస్తూండగా 100 మంది మార్క్సిస్టులు శ్రీ అచ్యుత మీనన్ వ్యతిరేక నినాదాలు చేశారు.

పై ముగ్గురు మార్క్సిస్టులలో శ్రీ రామకృష్ణన్ పరిస్థితి మరింత తీవ్రంగా వున్నట్లు తెలుస్తోంది.

భారత్-జర్మనీల మధ్య విస్తృత సహకారం

ఉభయ దేశాల విదేశాంగ మంత్రుల ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

భారత్, పశ్చిమ జర్మనీ దేశాలమధ్య సహకారం మరింత విస్తృతమైనందుకు ఉభయ దేశాల విదేశాంగమంత్రులు తమ సంతృప్తిని వెల్లడిస్తూ, వివిధ రంగాలలో సహకారం మరింత అభివృద్ధి చెందగలదనే ఆశాభావాన్ని వ్యక్త పరిచారు.

ఉభయ దేశాల మంత్రులు అనేక అంతర్జాతీయ పరిస్థితులపై తర్కించారు. అనేక సమస్యల ఎట్ల బాడు ఏకాభిప్రాయాలను వ్యక్త పరిచారు.

వాల్టర్ షెల్, శ్రీ దినేష్ సింగల మధ్య చర్చలు జరిగిన అనంతరం ఒక సంయుక్త ప్రకటన వెడువడింది.

అంతర్జాతీయ శాంతి, సహకారం అభివృద్ధి చేయాలన్న విధానానికి భారతదేశం కట్టుబడి వుంటుందని శ్రీ దినేష్‌సింగ్ ప్రస్తావిస్తూ శాంతియుత సంప్రదింపులద్వారా అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించాలని భారత్ బలపరిస్తోందన్నారు.

అరియా దేశాలలోనూ ఇతర వర్తమాన దేశాలలోను ఆర్థిక సహకారం పెంపొందించడానికి భారత్ ప్రయత్నిస్తోందని శ్రీ దినేష్‌సింగ్ పేర్కొన్నారు.

నేతాజీ బోసుపై చిత్రించిన పిల్మ్‌కై పిల్మ్‌డివిజన్ అన్వేషణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

నేతాజీబోస్‌పైన చిత్రీకరించిన పిల్మ్ ఒకటి కనబడకుండలేపివి అధికార వార్తలు తెలియచేస్తున్నాయి.

భారత్ పిల్మ్ డివిజన్ అధికారులు దీని కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

1947 సంవత్సరంలో నేతాజీబోస్ పైన చిత్రీకరించిన ఈ పిల్మును భారతదేశమంతటా విడుదల చేశారు.

ఈ సినిమాను చూచిన వారు చాలా మంది ఆ పిల్ములోని విశేషాలను గూర్చి చెప్పుతున్నారు.

అయితే వాషింగ్టన్ డి సి న్యూస్ మ్యూజియంలోగానీ, బ్రిటిష్ వారీమ్యూజియంలోగానీ ఈ పిల్ము దొరకపట్టనవి కొందరు దావిస్తున్నారు.

విదేశాలలో వున్న భారత దౌత్యోద్యోగులకు, ప్రతినిధులకూ ఈ పిల్ము కోసం ప్రయత్నించవలసిందిగా ప్రభుత్వం కోరింది.

ప్రస్తుతం, భారత్ పిల్మ్ డివిజన్‌కు 2000 అడుగుల నిడివిగల చిత్రాన్ని బోసుపై చిత్రీకరించాలని యోచిస్తున్నది.

పెట్టుబడిదారులు ఎదురు దాడి

శ్రీ జగ్‌జీవన్‌రామ్ హెచ్చరిక

దావణగిరి, ఫిబ్రవరి 14

సోషలిజంవైపు పురోగమించేందుకు ప్రభుత్వ తర్వగా తమ పార్టీ బ్యాంకులను జాతీయం చేసిందనీ అయితే దానిని పెట్టుబడిదారీ సమాజం సహించలేక బ్యాంకుల ఉద్యమవట్టాన్ని న్యాయస్థానాలకిలాగి చెల్లకుండా చేసిందని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడ చెప్పారు.

చిత్రదుర్గలో ఒక సభలో ఆయన ప్రసంగించారు.

"దీనికి నివారణోపాయం కనుగొని, తిరిగి యీ 14 బ్యాంకులను జాతీయం చేస్తే తప్ప, దేశాన్ని సోషలిజంవైపు నడిపించడానికి మనం తీసుకునే చర్యలు ఓడిపోవడమేనని, పరిణామంగా కోట్లాది ప్రజలు నిరుత్సాహ పరచారని అన్నారు.

చిత్రదుర్గానగరం నిజలింగప్ప స్వంత పట్టణం. నిజలింగప్పకు పెట్టుబడిదారులంటే మేక బుద్ధి వుందని యీ విషయం పరిశీలనాదీ కాంగ్రెస్ మహాసభల అధ్యక్షోపన్యాసంలో బయట పడిందని" జగజీవన్‌రాం అన్నారు.

ఎన్నికలపట్ల శ్రీ మురార్జీ తహతహ

హైదరాబాద్, ఫిబ్రవరి 15

సమస్యలు దాగ ఆగడం ఆయ్యేందుకు దేశంలో తిరిగి ఎన్నికలు జరగాలని సిండికేటు నాయకులు శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడ అన్నారు. అయితే ఎన్నికలు లేకపోతే జరగాలని తాను డిమాండ్ చేయటం లేదని ఆయన పేర్కొన్నారు.

బెంగుళూరునుండి నేడిక్కడకు వచ్చిన శ్రీ దేశాయ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ లడ్డెటు అమెండుమెంటని పున్నందు వలన ఎన్నికలు జరిపేందుకు యిది సమయం కాదని అన్నారు. అక్టోబరులో ఎన్నికలు నిర్వహించటం మంచిదని అన్నారు.

తెలంగాణా సమస్యపైతన అభిప్రాయాన్ని తెలియచేసేందుకు శ్రీ దేశాయ్ నిరాకరించాడు. తన సలహా కావాలనుకునేవారికే సలహా యివ్వగలనని ఆయన అన్నాడు. గోవాలో అభిప్రాయ సేకరణ తిన్నమైన వ్యతిరేకమని అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో పన్నుపిచేరం రద్దు చేయటాన్ని శ్రీ దేశాయ్ గట్టిగా ఖండించారు.

ఉత్తరప్రదేశ్ పరిణామాలపై సమాధానం చెప్పేందుకు ఆయన నిరాకరించారు.

ఎన్నికలపట్ల శ్రీ మురార్జీ తహతహ

హైదరాబాద్, ఫిబ్రవరి 15

సమస్యలు దాగ ఆగడం ఆయ్యేందుకు దేశంలో తిరిగి ఎన్నికలు జరగాలని సిండికేటు నాయకులు శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడ అన్నారు. అయితే ఎన్నికలు లేకపోతే జరగాలని తాను డిమాండ్ చేయటం లేదని ఆయన పేర్కొన్నారు.

బెంగుళూరునుండి నేడిక్కడకు వచ్చిన శ్రీ దేశాయ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ లడ్డెటు అమెండుమెంటని పున్నందు వలన ఎన్నికలు జరిపేందుకు యిది సమయం కాదని అన్నారు. అక్టోబరులో ఎన్నికలు నిర్వహించటం మంచిదని అన్నారు.

తెలంగాణా సమస్యపైతన అభిప్రాయాన్ని తెలియచేసేందుకు శ్రీ దేశాయ్ నిరాకరించాడు. తన సలహా కావాలనుకునేవారికే సలహా యివ్వగలనని ఆయన అన్నాడు. గోవాలో అభిప్రాయ సేకరణ తిన్నమైన వ్యతిరేకమని అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో పన్నుపిచేరం రద్దు చేయటాన్ని శ్రీ దేశాయ్ గట్టిగా ఖండించారు.

ఉత్తరప్రదేశ్ పరిణామాలపై సమాధానం చెప్పేందుకు ఆయన నిరాకరించారు.

అజయ్‌ముఖర్జీ సభపై మార్క్సిస్టులచే రాళ్లు

కలకత్తా, ఫిబ్రవరి 14

ఈ రాత్రి ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ ఉపన్యసిస్తుండగా, మార్క్సిస్టు కార్యకర్తలు గట్లంతుచేసి ఇటుక పెళ్లలూ, రాళ్లూ దువ్వడం ప్రారంభించారు. చాలామంది బంగ్లాకాంగ్రెసు కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు. శ్రీ అజయ్‌ముఖర్జీ గాయపడలేదని అధికార సమాచారం తెలుపుతున్నది.

లోక్‌సభ ఉపన్నికల సందర్భంగా, బంగ్లాకాంగ్రెస్ అభ్యర్థిని బలపరచడానికి విస్తృతంగా జరిగిన ఈ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించే సమయంలో ఈ దుస్సంఘటన జరిగింది.

24 పరగణాల జిల్లాలోని చత్రప్రాంతంలో ఈ సభ జరిగింది.

శ్రీ ముఖర్జీ ప్రసంగిస్తుండగా, ఒక మార్క్సిస్టు సభ్యుడులేచి బహిరంగ సంఘటన ప్రభుత్వాన్ని 'అనాగరిక, పాశవిక ప్రభుత్వం' అనెయుక్త వర్ణించారో తక్షణం సమాధాన మివ్వవలసిందిగా అజయ్‌ముఖర్జీని కోరాడని అధికార వార్తలుబ

పశ్చిమబెంగాల్‌లో నూనె అన్వేషణ

ఈ సంవత్సరాంతంలో ప్రారంభం

గౌహతి ఫిబ్రవరి 14

నూనె నిక్షేపాలను అన్వేషించే నిమిత్తం అధునాతన పరికరాలనూ, కంప్యూటర్‌లనూ వినియోగించి నూనె, ఖనిజ వాయువుల కమిషన్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో తవ్వకాలను ఈ సంవత్సరాంతంలో ప్రారంభిస్తుందని పెట్రోలియం, కెమికల్‌శాఖామంత్రి శ్రీ త్రిగుణసేన్ నేడిక్కడ వెల్లడించారు.

గౌహతి ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసంగిస్తూ, అస్సాంలోని కొన్ని జిల్లాలలో కూడా నూనె గనులను తెరవడాన్ని కూడా ప్రారంభిస్తామని శ్రీ త్రిగుణసేన్ చెప్పారు.

నూనె గనుల అన్వేషణ, నూనెశుద్ధి విషయాలు ప్రస్తావిస్తూ ఆయన ఇంకా ఇలా ప్రసంగించారు:

నాలుగవ పంచవర్ష ప్రణాళికలో కొత్త నూనెశుద్ధి కర్మాగారాలను నెలకొల్పడానికి ప్రస్తావిస్తే ఇచ్చిన అందుతున్నాయి. టూర్బ్‌తుత్తుడ్డులు చేసిన అందనాడు వాస్తవరూపం దరి పే నూనె ఉత్పత్తి రంగంలో స్వయంసమృద్ధిని సాధించడం ఏమంత కష్టసాధ్యమైన పని కాదు.

అస్సాంలో అదనంగా 10 లక్షల టన్నుల నూనె శుద్ధి చేయాలన్న ప్రతిపాదన విర్ధయాన్ని గురించి ప్రస్తావిస్తూ, సాంకేతిక, ఆర్థిక రంగాలను అభివృద్ధిచేసే దృష్టితో మాత్రమే కాక, వామాటక దృష్టినుంచిగూడా ఈ నిర్ణయం అత్యవసరమైందని ఆయన పేర్కొన్నారు.

అస్సాంలో నూనెత్రవ్వకం, నూనెశుద్ధి రంగాలకూ అధిక ప్రాముఖ్యం ఇవ్వడం కేవలం అస్సాం రాష్ట్రానికేకాక మొత్తం దేశానికే ప్రయోజన కరమైందని త్రిగుణసేన్ వివరించారు.

ఝరియాగడ్, లాక్వాలలోని నూనెగనులను విస్తృతం చేయడానికి, అస్సాం రాష్ట్రంలో కొత్త గనులను అన్వేషించడానికి నూనె, ఖనిజ వాయువుల కమిషన్ పటిష్టమైన పథకాలను రూపొందిస్తున్నదని ఆయన చెప్పారు.

గత దశాబ్దంలో పెట్రోలియం పరిశ్రమ సాధించిన గణనీయమైన అభివృద్ధి మరింత అధికతర మవుతుంది, రాబోయే సంవత్సరాలలో పెట్రోలు, కెమికల్స్ రంగాలలో సాధించబడే ఇతోధిక అభివృద్ధివల్ల దేశానికి మరింత ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని త్రిగుణసేన్ పేర్కొన్నారు.

మన దేశంలో పెట్రోలియం ఉత్పత్తికి సంబంధించి ఉత్పత్తి, వినియోగ రంగాలలో పురోగతి అగాధమున్నది. ఫలితంగా భారత్ విదేశ మారక ద్రవ్యం నిక్కువలను ఎదుర్కొంటున్నదని ఆయన చెప్పారు.

కొత్తనూనె గనులను త్రవ్వని పక్షంలో పెట్రోలియం రంగంలోవున్న ఉత్పత్తి వివిధయాం ఆగాధం ద్విగుణీకృత మవుతుంది.

ఈ అగాధాన్ని తగ్గించడానికి గాను ప్రభుత్వం పెట్టుబడులను అతిశ్రద్ధతో తీసుకొంటున్నదని త్రిగుణసేన్ వివరించారు.

నూనెశుద్ధి విషయంలో ఇప్పటికే స్వయం సమృద్ధి సాధించబడింది. ఇంక సాంకేతిక రంగంలో స్వయం సమృద్ధి సాధించడానికి ప్రభుత్వం సంకల్పిస్తున్నదని ఆయన చెప్పారు.

శాంతి పరిరక్షణ యత్నాలకు భారత్ తోడ్పాటు

ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి

శాంతి, భద్రతలు నెలకొల్పడానికి ఐక్యరాజ్యసమితి ప్రయత్నాలకు భారతదేశం తన మద్దతును తెలియజేస్తుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పార్లమెంటు సభ్యులకు విన్నవించారు తెలియజేశారు.

భారత్‌లో పర్యటిస్తున్న జర్మనీ విదేశాంగ మంత్రి వాల్టర్‌షెల్ వెంటవున్న పశ్చిమ జర్మనీ వర్తకా విలేకరులతో మాట్లాడుతూ ఆమె పై విధంగా పేర్కొన్నారు.

తూర్పు జర్మనీ, భారతం మధ్యకూడా వాణిజ్య సంబంధాలు వున్నాయని ప్రధాని పేర్కొన్నారు. తూర్పు జర్మనీని గుర్తించే విషయం ఎప్పుడూ తమ ముందుంటుందని ఆమె తెలియజేశారు.

ప్రపంచ వ్యవహారాలలో భారత పాత్రను ప్రస్తావిస్తూ భారతదేశం, సోవియట్ యూనియన్‌తోనూ అమెరికాతోనూ స్నేహంగావుంటున్నదని, కాని చైనాతో ప్రస్తుతం స్నేహపూర్వక సంబంధాలులేవని ప్రధాని పేర్కొన్నారు.

భారతదేశంలో బోధనాంశ భవితవ్యం గురించి ప్రస్తావిస్తూ, ఇతరదేశాల్లో సోవియట్‌కి ఇచ్చిన విద్యాదానం భారతదేశంలో ఇవ్వడం సాధ్యంకాదని, కాని అనమానతలు తొలగించడానికి విశేషమైన ప్రయత్నం జరుగుతున్నదని తెలియజేశారు.

బార్బరు వృత్తిదార్లకు షెడ్డులు నిర్మించి తోడ్పడాలి

విజయవాడ, ఫిబ్రవరి 15

విజయవాడ మున్సిపల్ కౌన్సిల్‌లో అన్ని మున్సిపాల్టీలు, పంచాయతీలు బార్బర్ షాపులు, లాండ్రీలకు మీద లైసెన్సు ఫీజులు తొలగించాలని ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు ఒక ప్రకటనలో కోరారు.

బార్బరు వృత్తి చేసుకొనే వారికి లైబ్రరీ షెడ్డులు నిర్మించి తోడ్పడవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

జామా-రబ్
శక్తివంతమైనది • రుచి రక్కువైనది
వాడి సవారీ
60 సంవత్సరాలుగా
అనేక చోట్ల గుర్తించ బడినది
జామా-ఆయిల్-జి-జి-ఇన్-హౌజ్
తలనొప్పి, జలుబు
బాధ వగైరాలకు
అమృతి లి. బాక్స్ 518, షిమ్లా-3
లి. బాక్స్ 16460, బొంబాయి-18

కీ॥ శే॥ మక్దూం మొహియుద్దీన్‌కు సోవియట్‌లాండ్ ప్రకటించిన బహుమతిని ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో మద్రాసులోని సోవియట్ కాన్సుల్ జనరల్. మక్దూం కుమారుడు మనవరన్‌కు అందిస్తున్నారు.

ఈ బహుమతి ప్రదానోత్సవ సభకు హాజరైన వారిలో- ముందువరసలో మక్దూం కుమార్తె, కోడలు, భార్య, సోదరి శ్రీమతి బ్రిజ్‌రాజి గౌడ్ వున్నారు.

స్వతంత్ర గోవా పురోభివృద్ధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

1961 లో పోర్చుగీసు వలస పాలననుండి విముక్తి పొందిన తరువాత కేంద్రపాలిత ప్రాంతమైన గోవా విద్యారంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని ఆరికార పరిశీలన వల్ల వెల్లడైంది.

450 సంవత్సరాల పోర్చుగీసు వలస పాలనలో గోవా వెనుకబడిన ప్రాంతంగాను, విరక్తవాస్యతతోను మిగిలిపోయింది.

1961 డిసెంబరు 19 న భారతసైనికులు గోవాను పోర్చుగీసు పాలనుండి విముక్తి చేసిన తరువాత అక్కడి ప్రజలకు తమ పిల్లలను పాఠశాలలకు పంపే అవకాశం లభించింది

గోవా డయ్యూ, డామన్ ప్రాంతాలు పారిశ్రామికంగా, వ్యాపారపరంగా అభివృద్ధి చెందటం ప్రారంభించాయి. విముక్తికి ముందు గోవాలో విద్యా సౌకర్యాలు చాలా తక్కువగా వుండేవి. స్థానిక భాషలను వలస పాలకులు ప్రోత్సహించేవారుకాదు.

విముక్తి అనంతరం విద్యా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయటం జరిగింది.

పోర్చుగీసు వలస పాలన క్రింద గోవాలో ఉన్నత పాఠశాలలు కూడా వుండేవి. విముక్తి అనంతరం కళాశాలను, వైద్య కళాశాలను స్థాపించటం జరిగింది. మహిళా కళాశాలను కూడ స్థాపించటం జరిగింది. త్వరలో గోవా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు.

1961 కి ముందు గోవాలో కొన్నిరంపపు మిల్లులు, ఒక జీడిపప్పు ఫ్యాక్టరీ మాత్రమే వుండేవి. కాని ప్రస్తుతం 450 లక్షువరి కర్మలు స్థాపించారు పారిశ్రామికవాడను కూడా స్థాపించనున్నారు.

రాజస్థాన్ నక్సలైట్‌లలో విభేదాలు

(జి. పి. ఐ. విలేకరి)

జయపూర్, ఫిబ్రవరి 14

రాజస్థాన్‌లోని నక్సలైట్లు మూడు తగాదాలలో చిక్కుకుని వారిలో వారికి ఏర్పడినట్లు తెలుస్తున్నది

ఈ రాష్ట్రంలో ఈ మధ్య మొట్టమొదటి సారిగా ఒక నక్సలైట్ నాయకుడు ఇక్కడ ఒక పత్రికా సమావేశానికి ఏర్పాటుగాంగా హాజరయ్యాడు.

మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడనబడుతున్న శ్రీ దౌంత్‌రామ్ ఈ పత్రికా సమావేశంలో ప్రసంగించాడు. తర్వాత నక్సలైట్ల ప్రతినిధిని చెప్పుకుంటున్న శ్రీ వీరేంద్రబండుదాలాపేపు తమఅభిప్రాయాలను పత్రికా ప్రతినిధులకు వివరించాడు.

గంగానగరజిల్లా మార్క్సిస్టు - లెనినిస్టు పార్టీ శాఖ కార్యదర్శి జస్ ప్రీతమ్‌సింగ్ భట్టిండా త్వరలో ఆ పదవినుంచి తొలగిస్తామని నక్సలైట్ నాయకుడు వీరేంద్రబండుదాలా చెప్పారు.

ప్రీతమ్‌సింగ్, గంగానగర్ రైతుల సత్యాగ్రహంలో కలసిపోయినట్లు తెలుస్తున్నది. నక్సలైట్ల దృష్టిలో రైతు సత్యాగ్రహం అన్నది ప్రజలను మభ్యపెట్టడానికి రిసిజనిస్టులు నయోరిజనిస్టులు చేసే ప్రయత్నం. కాబట్టి శ్రీ భట్టీ గంగానగర్ మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి పదవి నుంచి తొలగించవలసిన నిర్ణయం తీసుకున్నారు.

సహకార రంగంలో చక్కెర పరిశ్రమలపై అసెంబ్లీలో వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 15

రాష్ట్రంలోని చక్కెర పరిశ్రమలన్నీ సహకారరంగంలోకి తీసుకురావాలన్న డిమాండ్‌పై పరిశీలనను రాష్ట్ర శాసనసభ వాయిదా వేసింది.

రాష్ట్రప్రభుత్వం తరపున విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మాట్లాడుతూ, దీనిపై ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలిస్తుందని అవసరమని భావిస్తే ఒక చట్టం చేయగలదని తెలియజేశారు.

అన్ని పరిశ్రమలలోను, సంస్థలలోను వున్న కార్మికులను నిర్బంధ గ్రాట్యుటీ ఇస్తూ ప్రభుత్వం ఒక చట్టం చేయాలన్న శ్రీ ఎన్. గోవిందరావు డిమాండ్‌పై శర్చను అసెంబ్లీ వాయిదా వేసింది.

ఈ డిమాండ్‌లోని అంశాలను కార్మిక మంత్రి శ్రీతి నంజీవరెడ్డి సూత్ర ప్రాయంగా అంగీకరిస్తూ, ఈ విషయాన్ని కార్మిక సలహా మండలిలో చర్చించడం జరుగుతుందని, ప్రభుత్వం కూడా త్వరలో ఒక చట్టం తీసుకురావచ్చునని హామీ ఇచ్చారు.

1966, ఆంధ్రప్రదేశ్ శాసనసభా కార్యక్రమాల బిల్లుపై చర్చను అసెంబ్లీ ఆమోదించింది. శ్రీ వాసిలాల్ గోపాల్ కృష్ణయ్య ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

బహు కుటుంబాల వసతికి వీలుగా గృహ నిర్మాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ఎక్కువకుటుంబాలు వినియోగించేందుకు వీలుగా యిళ్లు నిర్మించే విధిత్తం, కొత్త సహకార గృహ నిర్మాణ సొసైటీలను రద్దుచేయాలని గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ నిర్ణయించింది

ఇళ్ల నిర్మాణం కోసం, స్థలాల కేటాయింపు విషయంలో ఈ కొత్త సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ప్లాట్ల ప్రతి వ్యక్తి పై కేటాయించేందుకు వీలుగా యీ యిళ్ళకు రెండు కాని, అంతకంటె ఎక్కువ అంతస్తులుగాని నిర్మించబడతాయి

ఇటీవలి వరకు న్యూఢిల్లీలో కొత్త బిల్డింగ్ సొసైటీలను రద్దుచేయడానికి నిషేధం వుండేది. ఢిల్లీ ప్రభుత్వం రద్దుచేసిన సొసైటీల డిమాండ్లు తీర్చడమే అసాధ్యమై పోయినందున, 1961 ఏప్రిల్‌లో యీ నిషేధం విధించబడింది

1961 ఏప్రిల్‌కుముందురద్దుచేయబడిన సహకార గృహనిర్మాణ సొసైటీలు, సామూహిక యిళ్ళను నిర్మించేట్లయితే, వాటికి అనుమతి యివ్వబడుతుంది.

160 ఇండ్లు దగ్ధం

ఇచ్ఛాపురం సమితిగ్రామంలో కలెక్టరుచే సహాయం మంజూరు

హైదరాబాద్, ఫిబ్రవరి 15

శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం సమితికి చెందిన "కాపడి" అనే గ్రామంలో మత్స్యకారవారి ఇండ్లు 160 ఈ నెల మొదటి వారంలో జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమైపోయాయి

అగ్ని బాధితుల సహాయార్థం కలెక్టరు రు. 8 వేలు మంజూరు చేశారు. ఇచ్ఛాపురం డివ్యూటీ తహశీల్దారు ఆ మొత్తాన్ని సమితి అధ్యక్షులు శ్రీ వి. వెంకటేశ్వర శర్మ సమక్షంలో అగ్ని ప్రమాదానికి గురైన వారికి ఈ నెల 10 న నందిపెట్టారు.

ఇరాన్ నుంచి భాస్వర ద్రావకం దిగుమతి

భారత్-ఇరాన్‌లమధ్య వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

భారత్-ఇరాన్ల మధ్య కుదిరిన నూతన వాణిజ్య ఒప్పందం ప్రకారం, ఎరువుల తయారీకి భారత దేశం, ఇరాన్ నుంచి భాస్వర ద్రావకం దిగుమతి చేసుకుంటుంది.

ఈ నూతన వాణిజ్య ఒప్పందం 7 సంవత్సరాల పాటు అమలులో వుంటుంది.

భారత్-ఇరాన్ల మధ్య మంత్రుల స్థాయిలో జరిగిన చర్చలలో ఈ ఒప్పందం రూపొందింది. చర్చలు ఈరోజు కూడా జరుగుతాయి.

పెట్రోలు సహాయాల పరిశ్రమలు, వాణిజ్యం అదితర విషయాలపై ఉభయ దేశాల ఒకరికొకరు ఎంతవరకు సహకరించగలరన్న విషయాలపై కూడా ఉభయదేశాలమధ్య చర్చలు జరిగాయి

భారత విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్‌సింగ్ ఇరాన్ అర్థిక మంత్రి అన్వారీతో చర్చలు పాల్గొన్నారు.

అమ్మోనియా ద్రావణాన్ని ఇరాన్ నుండి దిగుమతి చేసుకునే విషయంలో ఇంకా తర్జన భర్జనలు జరుగుతున్నాయని శ్రీ దినేష్‌సింగ్ పేర్కొన్నారు.

త్వరలో ఈ విషయంపై ఒక నిర్ణయానికి వచ్చడం జరుగుతుందనే ఆశాభావాన్ని ఉభయ దేశాల మంత్రులు వ్యక్తపరిచారు.

వచ్చే జూన్ నెల నాటికి ఉభయ దేశాల మధ్య వ్యవహార విషయాలపై ఒకపూర్తి అవగాహన కుదరడం సాధ్యమవుతుందన్నారు.

షామైకా కార్మికుల సమ్మెకు తోడ్పాటు

గూడూరు, ఫిబ్రవరి 15

షామైకా గని కార్మికులు ఫిబ్రవరి 18 నుండి జరపనున్న సమ్మెను బలపరుస్తూ వారి న్యాయమైన కోర్కెలు మేనేజ్‌మెంటు తీర్చాలంటూ గూడూరు అలూకా, రెడ్డివల్లి గ్రామ కమ్యూనిస్టులు డిమాండ్ చేసారు.

ఈ బాట సమావేశం శ్రీ విచ్చిక గోపాలయ్య అధ్యక్షతన ఈనెల 8 న జరిగింది.

శ్రీ సీతా శ్రీరామమూర్తి ప్రస్తుత దేశ రాజకీయాలను వివరించారు.

గూడూరు డివిజన్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గసభ్యులు శ్రీ సి. హెచ్. రామణయ్య గుంటూరు ఎ. ఐ. టి. యు. సి. పై రిపోర్టిచ్చారు.

ఎస్. వి. డి వాదన ఆధార రహితం

శ్రీ శిశిర్‌కుమార్ ప్రకటన

పాట్నా, ఫిబ్రవరి 15

బీహారులో మంత్రివర్గం ఏర్పరచడానికి 175 మంది అసెంబ్లీ సభ్యుల మద్దతు వుందన్న ఎస్. వి. డి. వారిన ఆధార రహితమని, పి. యస్ పి జాతీయ కార్యవర్గం సభ్యుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ శిశిర్‌కుమార్ విన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఎస్. ఎస్. పి, శాసనసభా పార్టీ నాయకుడు శ్రీ రామానంద తివారి. రాజీనామాచేయడంతో ఎస్. వి. డి, కి ఎన్నుకోబడిన నాయకుడు ఎవరూ లేరని శ్రీ కుమార్ అన్నారు.

ఎస్. వి. డి. నాయకునిగా ఎన్నికైన శ్రీ ఉపేంద్రనాథవర్మ శాసన సభ్యుడుకూడా కాదు కనుక ఎస్. వి. డికి నాయకునిగా వుండలేదని ఆయన అన్నారు.

ఇటువంటి పరిస్థితులలో మంత్రివర్గ ఏర్పాటుకు గవర్నర్ అనుమతిస్తే అది రాజ్యాంగాన్ని అవహేళనచేసినట్లే కాగలదని శ్రీ కుమార్ పేర్కొన్నారు.

మంత్రివర్గ ఏర్పాటుకు శ్రీ దరోగరాయ్ నాయకత్వానగల అది పార్టీల సంఘటన చేస్తున్న ప్రయత్నాలకు ఎస్. వి. డి. నాయకులు అడంకాలు కలుగచేస్తున్నారని బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ లఖన్ సింగ్ యాదవ్ గత రాత్రి ఇక్కడ పేర్కొన్నారు.

తివారీకి ఉపేంద్రవాధవర్మ లేఖ

ఎస్. వి. డి.ని విచ్ఛిన్నం చేయడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నారో తెలియజేయవలసిందిగా కోరుతూ బీహార్ ఎస్. ఎస్. పి. చైర్మన్ శ్రీ ఉపేంద్రనాథ్‌వర్మ రాష్ట్ర ఎస్. ఎస్. పి శాసనసభపార్టీ నాయకుడు శ్రీరామానందతివారికి విన్న ఒక లేఖ రాసినట్టు తెలుస్తోంది.

ఢిల్లీలో ఎస్. ఎస్. పి. జాతీయ సమితి సమావేశం

శ్రీ ఫెర్నాండెజ్ ప్రకటన

హుబ్లీనగర్, ఫిబ్రవరి 15

ఎస్. ఎస్. పి. చైర్మన్ శ్రీ కర్పూరీ ఠాకూర్ రాజీనామాపై చర్చించడానికి ఎస్. ఎస్. పి. జాతీయ కమిటీ న్యూఢిల్లీలో మార్చి మొదటి వారంలో సమావేశం వుతుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ విన్న ఇక్కడ తెలియజేశారు.

అభిప్రాయ భేదాలవల్ల శ్రీ ఠాకూర్ రాజీనామా చేశారని శ్రీ ఫెర్నాండెజ్ పత్రికా విలేకర్లతో పేర్కొన్నారు. శ్రీ ఠాకూర్ తన భావాలను స్పష్టంగా తెలియజేయడానికే రాజీనామా సమర్పించారని అన్నారు.

జాతీయ అంతర్జాతీయ సమీక్షలకు
వారం వారం
విశాలాంధ్ర
రాజకీయ వార పత్రిక చదవండి

మున్సి పాలిటి లో
చెరినతరవాత్
మా అన్నయ్యకి
అబద్ధాలాడ్డం అలవాటైంది
సంబరాలరాంబాబు

సత్తెనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం

టెండరు నోటీసు

7-2-70

సత్తెనపల్లి పంచాయతీ పరిధిలో పంచాయతీ కన్సర్వెన్సీ బండ్లకు ది 1.4.70 నుండి 31.3.71 వరకు మూడు ఎద్దులు సప్లయిచేయుటకు 10.3.70 తేదీ మంగళవారము. సా॥ 3 గంటలకు సీల్డ్ టెండర్లు తీసికొనబడును.

ఈ పంచాయతీవారి ఆధీనములోయున్న యీ దిగువ ప్రదేశములలో ది 1.4.70 నుండి 31.3.71 వరకు రోజు వారీ దున్నుటకు వసూలుచేసుకొనే హక్కు 10.3.70 తేదీ మంగళవారము ఉదయం 11.00 గంటలకు పంచాయతీ ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగవేలము చేయబడును. వేలం షరతులు ఇతర వివరములు ఆఫీసు పనిచేయువేళలందు తెలిసికొనవచ్చును.

వేలంపాట జరుగు వివరాలు	కట్టవలసిన డిపాజిట్టు
1. మూడు కన్సర్వెన్సీ బండ్లకు ఎద్దులు సప్లయిచేయుటకు	రు. 100.00
2. రోజువారి కూరగాయల మరియు పండ్ల మార్కెటు	రు. 100.00
3. కంపోస్టు ఎరువు వేలం (ప్లాట్లువారిగా)	రు. 100.00
4. 1 వ వార్డులో బంతువరగాం	రు. 50.00
5. 6 వ బ్లాకులోని బంతువరగాం	రు. 50.00
6. రోజువారి మాంసము మరియు దానా	రు. 50.00
7. బస్టాండులో ప్రైవేటు బస్సులు దునుము వసూలు చేసుకునే హక్కు	రు. 50.00
8. పాత వార్తావత్రికలు	రు. 25.00

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
గ్రామపంచాయతీ
సత్తెనపల్లి

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

No. DEN/G/RJY/ 1/70

ఈ క్రింద పేర్కొన్న పని నిమిత్తం ది. 27—2—1970 సాయంత్రం గంటలు 3-00 ల వరకు సీలువేసిన పబ్లిక్ టెండర్లను యీ క్రింది సంతకందారు కోరుతున్నారు.

వరుస నెంబరు	పని పేరు	అంచనా విలువ రూ.	డిపాజిట్టు చేయవలసిన ఎర్నెస్టు మనీ
1.	2 వ గోదావరి వంతెన మరియు రాజమండ్రి రైల్వే స్టేషన్ మధ్య రోడ్డుకు పాదచారుల ఉపదారి, మరియు అడ్డదారులు (క్రాసింగ్స్) నిర్మాణానికి పరంయు వస్తువులను సరఫరా చేయుట	10,514-00	రు. 263-00

టెండర్లు నిర్ణీత పారములలో వుండవలెను. టెండరు కాగితాలు నెట్టా ఒక్కొంటికి వ్యక్తిగతంగా రు. 10-00 లు ది. 26—2—1970 సాయంత్రం గంటలు 3 01 ల వరకు లేదా పోస్టుద్వారా రు. 12.00 లు ది. 24—2—1970 వరకు చీఫ్ క్యాషియర్ దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ లేదా, సీనియర్ సెక్షన్ ఇంజనీర్, దక్షిణ మధ్య రైల్వే - రాజమండ్రి లేదా, దక్షిణ మధ్య రైల్వేలోని ఏ స్టేషన్ మాస్టరుకైనా చెల్లించి తీసికొనబడును. టెండరు ఫారం దాఖలు చేసే అర్థార్థన లేఖతోపాటు పంపడం ద్వారా నిర్ణీత టెండర్లను పొందవచ్చును. నేరుగా ఈ ఆఫీసుకు చెల్లించడాన్ని అనుమతించడము. ఈ మొత్తం తిరిగి చెల్లించబడదు.

ఎర్నెస్టు మనీ డిపాజిట్టును చివరి తేదీ ది 27—2—1970 మధ్యాహ్నం గంటలు 12లు టెండర్లను యీ క్రింది సంతకందారు కార్యాలయంలో ది. 27—2—1970 సాయంత్రం గంటలు 3.30 లకు తెరుస్తారు.

డివిజనల్ ఇంజనీర్/1.
గోదావరి వంతెన - రాజమండ్రి

P. U. B. 414

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు (రహదారులు - భవనములశాఖ)

చిట్ టెండరు నోటీసు

అనంతపురము జిల్లా రహదారులు-భవనములశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిచే రిజర్వుడు అయిన క్లాసు I, II, మరియు III కంట్రాక్టరులనుండి మాత్రమే 2.3.70 వ తేదీన సాయంత్రము 3.00 (I. S. T) గంటలవరకు సీలువేసిన టెండర్లు ఈ కింది పనులకు తీసికొనబడును. అదేరోజు సాయంత్రము 3.15 (I. S. T) గంటలకు టెండర్లు తెరువబడును.

టెండరు ఫారములు ఆఫీసు పనిచేయుకాలములో 26.2.70 నుండి 28.2.70 వ తేదీవరకు టెండరుఫారము అరీదు ఈ క్రింది పనులకు ఎదురుగా తెల్పిన ప్రకారము "III అడర్ రెసిప్రెన్సీ"లోను అనంతపురం రహదారులు - భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి వద్దనుకు జమకట్టి తలలానను. దరఖాస్తులో ఇతరవని డివిజన్ ఆఫీసులో పొందవచ్చును. టెండరు ఫారములోనికి ఎదురుగా తెల్పిన ప్రకారము "రెసిప్రొకేటింగ్"కు అనంతపురము రహదారులు-భవనములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి వద్దనుకు జమకట్టి తలలానను టెండరుకు ఇతరవరవలయును. దరఖాస్తు సొమ్ము కట్టిన తలలానను టెండరుకు ఇతరవరక పోయినచో టెండరు ఒప్పుకోబడదు. ఇతర వివరములు 22.2.70 వ తేదీనుండి డివిజను ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని పేరు	కాంట్రాక్టు పేరు	తరాలకు సొమ్ము	టెండరు ఫారము అరీదు	పని పూర్తిచేయు కాలము
1.	బెనారస్ కేప్ కొమొరిన్ రోడ్డు 6.71 మీ (22'-0") కు వెడల్పు చేయు పనికి కి. మీ. 102.80 నుండి 109 44 వరకు (మైలు 63/7 నుండి 67/8 వరకు)	యస్. యస్.	రూ. 7400/-	రూ. 20.60	12 నెలలు
2.	బెనారస్ కేప్ కొమొరిన్ రోడ్డు స్పెషల్ రిపేర్లు పనికి కి.మీ. 84.03 నుండి 112.65 వరకు (మైలు 52/3 నుండి 70/0 వరకు)	యస్. యస్.	రూ. 3500/-	రూ. 15.45	12 నెలలు
3.	అనంతపురం తాడిపత్రి కడపరోడ్డు స్పెషల్ రిపేర్లు పనికి కి.మీ. 16 00 నుండి 67 00వరకు (మైలు10/0 నుండి 41/5)	యస్. యస్.	రూ. 2200/-	రూ. 15.45	9 నెలలు
4	కోటికొండ అనంతపురము రోడ్డు స్పెషల్ రిపేర్లు అనగా బి. టి. వేరింగుకోటు మరియు లాండు పీలుకోటు చేయుటకు కి.మీ. 46 67 నుండి 54 72 వరకు (మైలు 29/0 నుండి 34/0.)	యస్. యస్.	రూ. 2300/-	రూ. 15.45	9 నెలలు
5.	బెంగుళూరు పోయిందెల్లి రోడ్డు 6.71 మీ (22'-0")కు వెడల్పు చేయు పనికి కి.మీ. 94.55 నుండి 95 98 వరకు (మైలు 58/6 నుండి 59/0వరకు) (కరికెర గ్రామ సరిహద్దులో) మరియు కి మీ. 97 37 నుండి 98 77 వరకు (మైలు 60/4 నుండి 61/3 వరకు) (నల్లపల్లి గ్రామ సరిహద్దులో)	యస్. యస్	రూ 2400/-	రూ. 15.45	9 నెలలు
6	పెనుకొండ ముదిగుబ్బరోడ్డు స్పెషల్ రిపేర్లు పనికి కి మీ 0 నుండి 57.33 వరకు (మైలు 0/0 నుండి 35/5 వరకు)	యస్. యస్.	రూ. 2550/-	రూ. 15.45	8 నెలలు

(సం) యస్. యస్. హుడ,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు, భవనములు డివిజన్,
అనంతపురము. తేదీ. 30—1—70.

విశాలాంధ్ర పబ్లిషర్స్ లిమిటెడ్ తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు : ఎడిటర్ వేమూరిపల్లి శ్రీకృష్ణ, ముద్రణ, స్వతంత్ర ఆర్ట్‌ప్రింటర్స్, విజయవాడ